




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 70 | కర్నూలు | గురువారం 03 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi








# రాజధాని బైపాస్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్

## త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు



అమరావతి,ఏప్రిల్2(శ్రీచక్ర) : రాజధాని అమరావతి ప్రాంతంలో ముమ్మరంగా కార్యకలాపాలు మొదలైన నేపథ్యంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లే బైపాస్ తక్షణమే అందుబాటులోకి వచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డైరెక్షన్స్ ఇచ్చారు. దీంతో రాజధాని ప్రాంతానికి కీలక జాతీయ రహదారి అందుబాటులోకి రావడమే కాకుండా, అక్కడి నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్‌ను సులువుగా తరలించేందుకు కూడా అవకాశం ఏర్పడుతుంది. కాజా నుంచి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు ఉన్న విజయవాడ బైపాస్ (చెన్నై-కోల్‌కతా హైవే బైపాస్) ఉంది. అందులోని కాజా – గొల్లపూడి ప్యాకేజీ 17.88 కిలోమీటర్లు. ఇది రాజధాని ప్రాంతంలోని 9 గ్రిడ్ రోడ్ల మీదుగా వెళ్తుంది. దీనివల్ల ఆయా గ్రిడ్ రోడ్లలో రాకపోకలు సాగించే వారికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. గ్రిడ్ రోడ్ల వద్ద మాత్రం అండర్‌పాస్‌లు లేకుండానే, బైపాస్ నిర్మాణ పనులు పూర్తియయ్యిపోయాయి. దీంతో బైపాస్ క్రాస్ అయ్యేప్రాంతాల్లో ఆ నాలుగు గ్రిడ్ రోడ్లు శాశ్వతంగా మూసుకుపోతాయి. ఈ గ్రిడ్ రోడ్లపై రాకపోకలు సాగించేవారు.. బైపాస్ దాటి వెళ్లాలంటే మరో ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలిసినా గత ప్రభుత్వ హయాంలో ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు పనులు చేసేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు లేని విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రావడంతో ఎట్టిప రిస్థితుల్లోనూ అక్కడ అండర్‌పాస్‌లు ఉండాల్సిందేనని ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆ నాలుగు చోట్ల బైపాస్‌ను కట్‌చేసి, అండర్‌పాస్‌ల నిర్మాణానికి అంచనాలు రూపొందించే ఎ÷–లాన్ ఆఫ్ యాక్షన్ జరుగుతుంది. తాజాగా సీఎం చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి గడ్కరీతో సమావేశం అయ్యి ఇదే అంశంపై చర్చించారు. రాజధాని పనులు వేగంగా జరుగుతున్న వేళ మొదట బైపాస్ నిర్మాణం పూర్తిచేయాలని, ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించేలా ఇద్దరూ మాట్లాడుకుని, నిర్ణయం తీసుకున్నారు.

# ఆడుదాం ఆంధ్రాలో ఎక్కడా అవినీతి లేదు

## ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదు
## అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవడమే మీ లక్ష్యమా
## మాజీమంత్రి ఆర్‌కె రోజా ఘాటు వ్యాఖ్యలు



అమరావతి,ఏప్రిల్2(శ్రీచక్ర) : ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారన్న భయంతో కేసులు పెడుతున్నారని వైసిపి నేత మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు పెట్టండి. మీరు ఎన్ని కేసులు పెట్టినా మేము సిద్ధంగా ఉన్నాం అని సవాల్ చేశారు.. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి జరగలేదు. నిబంధనల ప్రకారం ఆడుదాం ఆంధ్రా నిర్వహించాం.. శాప్ చైర్మన్ కు, స్పోర్ట్స్ మినిస్టర్ కు ఏమి సంబంధం లేదని స్పష్టం చేవారు. అసెంబ్లీలో, మండలిలో ఆడుదాం ఆంధ్రాలో ఏ అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చారు. రోజాను, కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నానినీ అరెస్టు చేసి సంబరాలు చేసుకోవాలని చూస్తున్నారు.. మేం భయపడబోం అని అన్నారు..ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రోజా.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్ కుటుంబాలను బంగారుమయం చేసుకుంటారేమో.. కానీ, పేద ప్రజలకు చేసేదేమీ లేదన్నారు.. చంద్రబాబు మీటింగులకు వచ్చిన జనం మధ్యలోనే వెళ్లిపోతున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ ఎక్కడ నిద్రపోతున్నారో అర్థం కావటం లేదని ఎద్దేవా చేశారు. మొన్న వీళ్ల వెకిలి డ్యాన్సులకు పడిపడి నవ్వారు.. తిరుమలలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నా ఈ సనాతన యోధుడు ప్రశ్నించటం లేదు.. తిరుమలలో జరిగిన అన్యాయాలు ప్రశ్నించే బాధ్యత మీకు లేదా..? వక్ఫ్ బిల్లుపై వీరు చేస్తున్న వ్యవహారాన్ని రాష్ట్రంలో ఉన్న ముస్లింలు మొత్తం చూస్తున్నారు.. అసలు, బీజేపీకి భయపడి పవన్ కల్యాణ్ ఎక్కడా ఇఫ్తార్ లో కూడా పాల్గొనలేదన్నారు.. వైసీపీలో గట్టిగా మాట్లాడే వారిని టార్గెట్ చేస్తున్న కూటమి ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులతో భయపెట్టాలని చేస్తున్నారు.. రాబోయే రోజుల్లో వాళ్ళ నేతలు కూడా చూస్తారని హెచ్చరించారు.. ఇంతవరకు ఆడుదాం ఆంధ్రపై కేసులు బుక్ అవ్వలేదు.. అసెంబ్లీలో ఇప్పటికే అన్నీ విషయాలు స్పష్టంగా చెప్పాం.. ఈ వ్యవహారంలో నాకు, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఏం సంబంధం లేదన్నారు. లోపల ఒక మాట, బయట ఒక మాట మాట్లాడుతున్నారు.. అంతా పారదర్శకంగా జరిగింది.. రోజాని అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవాలనే ఆశ ఉంది.. కొడాలి నాని, పేర్ని నాని, అంబటి రాంబాబును అరెస్ట్ చేయించాలనే ఆలోచన తప్ప మరొకటి లేదన్నారు. మాజీ మంత్రుల అరెస్టులు, వరుసగా నమోదవుతున్న కేసులపై స్పందించిన రోజా.. వైసీపీలో బలమైన నాయకత్వాన్ని తొక్కడానికి వాళ్ల నోట్లు నొక్కడానికి కేసులు రోజా మండిపడ్డారు.

# ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

## అభివృద్ధిలో ముందుకు నడిపిస్తాం
## కనిగిరిలో సీబీజీ ప్లాంట్ భూమిపూజలో లోకేశ్



ఒంగోలు,ఏప్రిల్2(శ్రీచక్ర): ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతు.. ప్రకాశంజిల్లా అంటేగుర్తుకొచ్చేది పౌరుషం, ప్రేమ.. 2019లో ఎదురు గాలి ఉన్నా నాలుగు సీట్లు గెలిపించారు..2024లో10 సీట్లలో గెలిపించారు. అమరావతి రాజధానిగా అందరి ఆమోదంతో ప్రకటించాం.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది.. వాటాలు ఇవ్వలేదని రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు తరిమేశారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి తెచ్చిన ప్రాజెక్టు గురించి చెప్పమని పులివెందుల ఎమ్మెల్యే కి సవాల్ చేశాను.. కానీ పులివెందుల ఎమ్మెల్యే నుండి సౌండ్ లేదు.. ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చాము. మా బ్రాండ్ సిబిఎన్.. ఎన్నికల్లో సైకో పాలనకి బైబై చెప్పారు.. రాష్ట్రానికి అనేక కంపెనీ రాబోతున్నాయి..రిలయన్స్ ఫౌండేషన్ ధీరుబాయి అంబానీ, సీఎం చంద్రబాబు కి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.. ఏపీ అంటే స్పీడ్ ఆఫ్ బిజినెస్ అని చూపిస్తాం.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ఎ÷–లాంట్ లు ఏపీలో పెట్టేందుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని తెలిపారు. మొదటి ప్లాంట్ నిర్మాణం కనిగిరిలో చేస్తున్నాం..ఈ పెట్టుబడుల ద్వారా ఏపీలో 2.50లక్షల మందికి ఉపాధిఅవకాశాలులభిస్తాయి..కనిగిరిలో యువగళం లో ఇచ్చిన మొదటి హామీని నిలబెట్టు కున్నాను. సిబిజి ఎ÷–లాంట్ వలన రైతులకు మేలు జరుగుతుంది.. ప్రకాశం జిల్లా ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది. అందరూ నా చేతులు గీరారు... కొంత మంది కొరికారు. కనిగిరిలో రైల్వే ప్రాజెక్టు కోసం కృషి చేస్తాం.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పవన్ కళ్యాణ్ ఏమనుకున్నా సాధించే వ్యక్తి.. పవన్ కళ్యాణ్ నాకు అన్న.. గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారు..

# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

## చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు
## లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు
## కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఏప్రిల్2 : వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లెయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి.

# రక్షణ రంగంలో పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి

## ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన మంత్రి టి.జి భరత్






ఢిల్లీ, ఏప్రిల్ 2 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. బుధవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారని చెప్పారు. ఇక ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షిస్తానని రాజ్ నాథ్ సింగ్ చెప్పారన్నారు. ఏపీలో ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని టి.జి భరత్ అన్నారు. పెట్టుబడిదారులతో నిత్యం సమీక్షిస్తూ ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు.

# కర్నూలు - విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించండి

## పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్



ఢిల్లీ, ఏప్రిల్ 2 (శ్రీచక్ర): కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మో హన్ నాయుడును కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు.బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు-విజయవాడ విమాన సౌకర్యంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని కేంద్ర మంత్రి తెలిపినట్లు టి.జి భరత్ చెప్పారు. త్వర లోనే దీనికి సంబంధించి అడుగులు పడే అవకాశం ఉందని చెప్పారన్నారు.కర్నూలు-విజయవాడవిమానసౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లోపరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇక్కడ అన్ని రకాల పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. విమాన సర్వీసు కూడా అందుబాటులోకి వస్తే పారిశ్రామికవేత్తల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

# సంపాదకీయం

## మోడీ రిటైర్మెంట్ చర్చ-రచ్చ

ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయ సందర్శన దేశ రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం 2025 సెప్టెంబర్లో మోడీ ప్రధాని పదవి నుంచి దిగిపోవచ్చని.. ఈ విషయం చెప్పేందుకు ఆయన ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిశారని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్స్?లో కొత్త చర్చకు తెరలేపాయి. అంతేకాకుండా ఆర్ఎస్ఎస్ మోడీ వారసుడిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైందన్న రౌత్ కామెంట్స్? బీజేపీ వర్గా?ల్లోనూ హాట్ టాపిక్?గా మారాయి. నిజంగానే మోడీ ప్రత్యమ్నాయానికి ఆర్ఎస్ఎస్ కసరత్తు మొదలుపెట్టింది..? అదే నిజం అయితే ఎవరికీ అవకాశం దక్కుతుంది..? అన్న చర్చలు ఊపందుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతున్నారని ఉద్ధవ్ బాల్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. "మోదీ సెప్టెంబర్ నెలలో రిటైర్ అవుతున్నారు. అందుకే ఆయన ఈ 10-11 ఏళ్లలో ఎన్నడూ లేనిది కొత్తగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడే తన రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను కలిసి టాటా బైబై చెప్పడానికే మోదీ అక్కడికి వెళ్లారు" అని సంజయ్ అభిప్రాయపడ్డారు. అంతేకాదు... దేశ నాయకత్వంలో, బీజేపి నాయకత్వంలోనూ ఆర్ఎస్ఎస్ కూడా మార్పును కోరుకుంటోంది అని మరో బాంబు పేల్చారు ప్రధానిగా మోదీ సమయం అయిపోయిందని సంజయ్ రౌత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ కూడా కేంద్రంలో, బీజేపిలో నాయకత్వ మార్పును కోరుకోవడమే అందుకు కారణంగా ఆయన చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం పర్యటన గురించి సోమవారం ముంబైలో మీడియాతో మాట్లాడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడు వాజ్‌పేయ్... ఇప్పుడు మోదీ ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాగపూర్ పర్యటనకు వచ్చారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలిరాం హెగ్డేవార్ జ్ఞాపకార్థం నిర్మించిన హెగ్డేవార్ స్మృతి మందిర్‌కు వెళ్లి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. ఇలా ప్రధాని స్థాయిలో ఉన్న వారు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి కూడా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు మోదీ కూడా రావడాన్ని ఆయన రిటైర్మెంట్ ప్లాన్స్‌కు ముడిపెడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. సంజయ్ రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీతో పాటు బీజేపి అధినాయకత్వం ఎలా స్పందిస్తుందనేదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఆర్ఎస్ఎస్, బీజేపి స్నేహం ఆర్ఎస్ఎస్ బీజేపీకి అనుబంద సంస్థగా పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. బీజేపిలో పెద్ద పెద్ద నాయకులుగా ఎదిగిన వారిలో చాలామంది నాయకులు ఒకప్పుడు ఆర్ఎస్ఎస్‌లో చేరి అక్కడ అంచెలంచెలుగా ఎదిగిన వారే. ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి గెలుపులో ఆర్ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించిందని బీజేపి నాయకులే అంగీకరించారు. అంతేకాదు... బీజేపి నాయకత్వంపై ఆర్ఎస్ఎస్ ప్రభావం ఉంటుంది అనే విమర్శలు కూడా ఉన్నాయి. తాజాగా సంజయ్ రౌత్ వ్యాఖ్యలు కూడా అందులోంచి వచ్చినవే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మోడీ తర్వాత ప్రధాని రేసులో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ ముందు వరుసలో ఉన్నట్లు కమలం పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ప్రధాని పదవి.. తన రాజకీయ భవిస్యత్?పై సీఎం యోగి ఆదిత్య నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు పార్టీ హై కమాండ్ నుంచి అనుకూల సంకేతాలు ఉన్నాయా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రాజకీయాలు నాకు పూర్తి కాల ఉద్యోగం కాదని.. నేను ఒక యోగినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం నేను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని. పార్టీ హైకమాండ్ నన్ను ఉత్తరప్రదేశ్ ప్రజల కోసం ఇక్కడ ఉంచింది. రాజకీయాలు నాకు పూర్తి ఉద్యోగం కాదు. ప్రస్తుతం నేను ఇక్కడ పనిచేస్తున్నా. దీనికి కూడా ఒక కాలపరిమితి ఉంటుంది. కానీ వాస్తవానికి నేను ఒక యోగిని" అని పేర్కొన్నారు. అలాగే బీజేపీ హై కమాండ్?తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపైన యోగి క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పెద్దలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని.. అదంతా ఫేక్ ప్రచారమని కొట్టిపారేశారు. పార్టీ అధిష్టానమే నాకు సీఎం పదవి ఇచ్చింది. అలాంటప్పుడు కేంద్ర నాయకులతో నాకు విభేదాలు ఉంటే నేను ఇక్కడ సీఎం పదవిలో ఎలా ఉంటానని ప్రశ్నించారు. ప్రధాని మోడీ పీఎం హోదాలో తొలిసారి 2025, మార్చి 30న మహారాష్ట్ర నాగ్?పూర్?లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు.

# నాలుగు నియోజకవర్గాల్లో పట్టు ఉన్న నాయకుడు వై. ధరణి రెడ్డి

### -వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి






మంత్రాలయం, ఏప్రిల్ 2(శ్రీచక్ర) :కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు నియోజకవర్గాల్లో పట్టు ఉన్న నాయకుడు వై. ధరణిధర్ రెడ్డి అని వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి అన్నారు. బుధవారం వైస్సార్సీపీ నేత వై. ధరణిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమానికి జి. భీమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రాఘవేంద్ర సర్కిల్ లోని రాఘవేంద్ర స్వామి విగ్రహాలకు, దుర్గా మాత, గణపతి విగ్రహాలకు పూలమాలలు వేసి నమస్కరించారు. అనంతరం గోరుకల్లు కృష్ణ స్వామి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జంగం జగదీష్ స్వామి సోదరుడు జంగం వీరేష్ స్వామి ఏర్పాటు చేసిన అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి, కోసిగి యల్లమ్మ, తారాపురం ఆంజినేయ్య, ఖాదర్ లింగా స్వామి ఆశీస్సులతో వై. ధరణిధర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా ఎవ్వరైన ఆపదలో ఉన్నామని ఆయనను కోరితే వారిని ఆదుకోవడంలో వై. ధరణిధర్ రెడ్డి అపన్నహాస్తంగా నిలవడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో మా సోదరుడు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి తరహాలో నాలుగు నియోజకవర్గాల్లో ఎక్కడో ఒక చోట వై. ధరణిధర్ రెడ్డి అవకాశం కల్పిస్తే విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు మంత్రాలయం గ్రామంలో వెలసిన అన్ని దేవాలయాల్లో దేవత మూర్తులకు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో నారికేళాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జి. భీమారెడ్డి , తెల్లబండ్ల భీమయ్య కు నాయకులు అబ్రహం, ఆనంద్ పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ లు హోటల్ పరమేష్, వీరనాగప్ప ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, మాజీ వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, జనార్ధన్ రెడ్డి, వడ్డే నారాయణ, శివకుమార్, బూదూరు జక్కయ్య ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో.. ధరణి రెడ్డి జన్మదిన వేడుకలు



మంత్రాలయం,ఏప్రిల్ 2(శ్రీచక్ర) :మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో వై. ధరణి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామానికి చెందిన దోసల చిన్న అయ్యప్ప వైస్సార్సీపీ నేత వై. ధరణిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే కు శాలువ కప్పి సన్మానించారు.

# ఏటీఎం కార్డుల తరహాలో రేషన్ కార్డులు


విజయవాడ, ఏప్రిల్ 2, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఏటీఎం కార్డు సైజులో ఉండే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని వెల్లడించారు. ఈ కొత్త స్మార్ట్ రేషన్‌కార్డులో క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లు ఉంటాయని నాదెండ్ల మనోహర్ తెల్చి చెప్పారు. కొత్త రేషన్ కార్డుల జారీ సహా వివిధ అంశాలపై ఏపీ సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాకు వివరించారు. ఈ స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యులకు సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయని.. అది రేషన్ కార్డుగా కాకుండా ఫ్యామిలీ కార్డుగా ఉంటుందని తెలిపారు.ఇక రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు సంబంధించి కూడా మంత్రి నాదెండ్ల వివరించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యులను జోడించడం.. ఉన్నవారి పేర్లను తొలగించడం.. స్ప్లిట్ కార్డులు అప్లై చేసుకునేందుకు ఆప్షన్లు ఇస్తామని మంత్రి తెలిపారు. ఈ-కేవైసీ పూర్తైతే ఎంతమందికి రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మనోహర్ చెప్పారు. ఈ నెలాఖరులోగా ఈ-కేవైసీ పూర్తి చేస్తామని.. ఆ తర్వాత కొత్త రేషన్ కార్డులపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. మరోవైపు.. మంగళవారం నుంచే దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు.రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు తీసుకువెళ్లి తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని వెల్లడించారు. అదే సమయంలో వాట్సాప్ ద్వారా కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించినట్లు పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా 16 వేల మంది రైతులు ఇప్పటివరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. రైతుకు భరోసా కల్పించేలా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల అకౌంట్లలో నగదు జమ చేసినట్లు పేర్కొన్నారు.

# మోకాలతో కూర్చుని నిరసన తెలిపిన ఉపాధ్యాయులు



కర్నూలు, ఏప్రిల్ 2 (శ్రీచక్ర): కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో నిరసన రాష్ట్ర ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల కర్నూలు జిల్లా ఫ్యాప్టో ఆధర్యంలో ఉపాధ్యాయులు భారీగా కలెక్టరేట్ ఎదుట హాజరై నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్, కర్నూలు జిల్లా ఫ్యాప్టో ఇంచార్జి కాకి ప్రకాష్ రావు హాజరు కావడం జరిగింది. ఆయన పి అర్ సి కమిటీ వేసి, వెంటనే 30 శాతం ఐ అర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సేవా లాల్ నాయక్(ఆప్టా) అధ్యక్షతన కొనసాగిన ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర నాయకులు సురేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లో వచ్చిన వెంటన్ ఉపాధ్యాయ మరియు ఉద్యోగులు యొక్క అన్ని బకాయిలు తీరుస్తాం అని చెప్పి కొద్ది మొత్తం మాత్రమే వేశారు మిగిలిన వాటికి కనీసం రోడ్ మ్యాప్ కూడా ప్రకటించటం లేదు అని చెప్పారు. ఎ పి టి ఎఫ్ 257 రాష్ట్ర నాయకులు రవి కుమార్ మాట్లాడుతూ సి పి ఎస్ రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. జిల్లా ఫాప్టో చైర్మన్ సేవా లాల్ నాయక్ నాయక్ కారుణ్య నియామకాలు చేపట్టాలని, చనిపోయిన ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి వారిని వెంటనే ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు గోకారి ఆంగ్ల మాధ్యమంకు సమాంతరంగా తెలుగు ను కూడా కొనసాగించాలి అని డిమాండ్ చేయడం జరిగింది. ఎ పి టి ఎఫ్ 1938 నాయకులు ఇస్మాయిల్ మాట్లాడుతూ 2022 నుండి సరెండర్ లీవ్ లు బకాయిలు ఉన్నాయి వాటిని వెంటనే చెల్లించాలి అని కోరటం జరిగింది. ఈ నిరసన కార్యక్రమం లో జిల్లా సెక్రెటరీ జనరల్ భాస్కర్ (బి టి ఎ),రవి కుమార్ (యు టి ఎఫ్), నవీన్ పాటిల్ (యు టి ఎఫ్), ఎల్లప్ప (యు టి ఎఫ్), జనార్ధన్ (ఎస్ టి యు), ప్రసన్న రాజు (ఎస్ టి యు),మరియానందం(ఎ పి టి ఎఫ్1938), రామకృష్ణ (ఎ పి టి ఎఫ్ 1938), రంగన్న ఫ్యాప్టో జిల్లా కోశాధికారి (ఎ పి టి ఎఫ్ 257) నాగరాజు (ఎ పి టి ఎఫ్ 257),రాజసాగర్ (అప్టా), రఫీ (ఆప్టా), మధుసూధన్ రెడ్డి (అప్టా), కరి కృష్ణ (డి టి ఎఫ్), తిమ్మప్ప ( డి టి ఎఫ్), వెంకట్రాముడు (డి టి ఎఫ్), లక్ష్మయ్య (పి ఇ టి అసోసియేషన్) మొయిన్ (రుటా),గులాబ్ భాష (రుటా) , మాదన్న (బి టి ఎ), రాము (బి టి ఎ)మరియు జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అప్పలరాజును వెంటాడుతున్న కేసులు




శ్రీకాకుళం, ఏప్రిల్ 2, శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం అంతా ఇప్పుడు సీదిరి అప్పలరాజు చుట్టూనే నడుస్తోంది. ఒకప్పుడు మంత్రిగా ఉన్న ఆయన ఇప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ సీదిరి అప్పలరాజును పోలీస్ కేసులు వెంటాడుతున్నాయి. తాజాగా ఆయనపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఢిల్లీరావు అనే వ్యక్తి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతుందంటూ శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేసినందుకుగాను కేసు నమోదు చేశారు పోలీసులు. విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో పాటు మరో 16 మందిపై కేసు నమోదు చేశారు.రాష్ట్రంలో ఎప్పుడూ పొలిటికల్ హీట్ తో రగిలిపోయే నియోజకవర్గాలలో పలాస నియోజకవర్గం ఒకటి. ఇక్కడ ఏ పార్టీ అధికారంలో ఉన్న నిత్యం ఏదో ఒక అంశంపై రచ్చ జరుగుతూ వార్తలలో ఉంటుంది ఈ నియోజకవర్గం. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు పక్కన పెడితే ఇక్కడి నేతలను పోలీసు కేసులు వెంటాడుతూ ఉంటాయి. ప్రతిపక్ష వైసీపీకి చెందిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు కేసులు నమోదయ్యాయి. వీటికి తోడు ఇప్పుడు తాజాగా మరో కేసు నమోదు కావడంతో కేసుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా పోలీసుల విధులకు ఆటంకం కల్పించారంటూ శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.పలాస మండలం నీలావతికి చెందిన ఢిల్లిరావు అనే పౌర హక్కుల సంఘం నేత అనుమానాస్పద మృతి కేసు విషయమై శుక్రవారం(మార్చి 28) మృతిని భార్య కమల, గ్రామ పెద్దలతో కలిసి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 3 నెలలు గడిచినా ఇప్పటికీ పోలీసులు మృతికి కారణం ఏంటనేది చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, మాజీ మంత్రికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దర్యాప్తు వేగవంతం చేసి నెల రోజుల్లో ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటనేది స్పష్టం చేస్తామని చివరకు పలాస ఆూఖ వెంకట అప్పారావు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు అప్పలరాజు.అయితే అదే రోజు అదే పోలీస్ స్టేషన్ లో ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జరగాల్సి ఉంది. కాసేపటిలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కి ూఖ చేరుకుంటారనగా మాజీ మంత్రి అప్పలరాజు నిరసనకు దిగారు. దీంతో గుంపుగా ధర్నా చేపట్టి పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో సహా మరో 16 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ అభియోగాలపై జిల్లాలో మూడు కేసులు నమోదు కాగా తాజాగా ఇపుడు ఆయనపై మరో కేసు నమోదయింది.తనపై పోలీసులు తాజాగా మరో కేసు నమోదు చేయటంపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఘాటుగానే స్పందించారు. మేము ధర్నా చేసామని మాపై ఈఎఫ్ఐ నమోదు చేస్తే.. ఢిల్లీ రావు మృతి చెంది మూడు నెలలైన కనీస వివరాలు వెల్లడించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను ఏం చెయ్యాలని ప్రశ్నించారు. ఇది మీ రోజు.. తైతక్కలు ఆడండి మేం భరిస్తాం. కానీ మా రోజు వచ్చినపుడు మాత్రం ఇంతకన్నా గట్టిగా మీ చేత తైతక్కలాడిస్తాం అని మంత్రి పోలీసులను హెచ్చరించారు. ఈ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో తనపై నాలుగు కేసులు పెట్టారని, రానున్న నాలుగేళ్లలో ఇంకా తనపై ఎన్ని ఈఎఫ్ఐ లు వేయాల్సి వస్తాదో అని అన్నారు.తెప్పల ఢిల్లీరావు అనే ఉద్ధానం వాసి మృతి కేసులో నిజనిజాలు వెల్లడించండని అనేకసార్లు డిఎస్పీకి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. పోలీసులు రెండు రోజుల్లో, వారం రోజుల్లో చెబుతామని చెప్పి ఎంతకీ తేల్చకపోతే తాము వెళ్లి స్టేషన్ ముందు ధర్నా చేశామని చెప్పారు. ప్రశ్నించే వారిపై ఈఎఫ్ఐ లు వేస్తామంటే అదేం పరిపాలన అని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఖచ్చితంగా గట్టిగా సమాధానం చెప్పే రోజు వస్తాదని అన్నారు. మరోవైపు, మాజీ మంత్రి అప్పలరాజు తోపాటు మరో 16 మందిపైన పోలీసులు కేసు నమోదు చేయటంపై మృతుడు ఢిల్లిరావు భార్య తెప్పల కమల సైతం స్పందించారు. 50 ఏళ్లకే నా భర్తను దారుణంగా చంపేశారని, దానిపై పోలీసుల నుండి సరైన రెస్పాన్స్ లేకపోతే ఎస్పీకి వినతి పత్రం ఇచ్చేందుకు గ్రామ పెద్దలు, మిగతా సర్పంచులతో కలిసి వెళ్ళానని కమల చెప్పారు. తనకు న్యాయం చేయండి అని ఎస్పీ కలిసి అడగడానికే తాము వెళ్ళామని చెప్పారు. తన భర్త చనిపోయాక 3నెలలుగా తాను, తన కొడుకు దిక్కులేని వారీగా ఉంటున్నామనిఆమె అవేదన వ్యక్తం చేశారు. ఇలా మాపై కేసులు పెట్టి ఈరోజో రేపో మమ్మల్ని కూడా చంపేసేటట్టు ఉన్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఇదిలావుంటే, మరో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు పంపారు. క్వార్ట్జ్ అక్రమంగా తరలించారా? లేదా? సోమిరెడ్డి ఆరోపణల్లో నిజమెంత? స్టేషన్‌కు వచ్చి సమాధానం ఇవ్వండి అంటూ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. నెల్లూరు జిల్లా తాటిపర్తిలో రుస్తుం మైన్స్ కేసులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసు ఇచ్చిన పోలీసులు.. విచారణకు రావాలంటూ సూచించారు. నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు కాకాని ఇంటికి వెళ్లిన సమయంలో ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇంటి గేటుకు నోటీసులు అంటించారు.రుస్తుం మైన్స్ కేసులో ఇప్పటికే ఏడుగురిపై ఈ కేసులో కాకాని పేరును ం4గా చేర్చారు. వైట్ క్వార్ట్జ్ తరలించారంటూ 2024లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో పాటు . ఆ కేసుకు సంబంధించి ప్రస్తుతం విచారణ చేస్తున్న పోలీసులు.. కాకాని గోవర్ధన్ రెడ్డిని విచారణకు పిలిచారు. ఈ కేసులో కాకాని ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది.

శ్రీచక్ర SREECHAKRA TELUGU DAILY

గురువారం 03 ఏప్రిల్ 2025

## వేసవి కాలంలో పశువులు,మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు 300 పశువుల నీటి తొట్టెల నిర్మాణం :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఏప్రిల్ 02 (శ్రీచక్ర): వేసవి కాలంలో పశువులు,మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు 300 పశువుల నీటి తొట్టెలను నిర్మించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బుధవారం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామ శివార్లలో పశువుల నీటి తొట్టె నిర్మాణానికి జిల్లా కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో పశువులు, గొర్రెలు,మేకలు తదితర మూగ జీవాలకు తాగునీటి కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నీటి తొట్టె లను నిర్మించడం జరుగుతోందని, ఇందులో భాగంగా జిల్లాలో 300 నీటి తొట్టెల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు..ఒక్కొక్క నీటి తొట్టె కు 34 వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఉపాధి హామీ నిధులతో వీటిని నిర్మించడం జరుగుతోందని, ఏప్రిల్ 10 వ తేది లోపు వీటి నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వేసవిలో వీటిని సంపూర్ణంగా వినియోగించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, నీటి సంరక్షణ పనులతో పాటు వేసవి కాలంలో మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పశువుల దాహం తీర్చడానికి ప్రభుత్వం నీటి తొట్టె లను ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి వెంకట రమణయ్య, కర్నూల్ రూరల్ తహసిల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఏప్రిల్ 02 (శ్రీచక్ర): సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నగరంలోని బి.క్యాంప్ లో. 56 వ వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా సచివాలయం సిబ్బంది హాజరు పట్టికను పరిశీలిస్తూ సిబ్బంది హాజరు తో పాటు వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.. సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను త్వరితగతిన అందించాలని, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రజలకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.

## దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగణంను తనిఖీ చేసిన న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి

కర్నూలు లీగల్, ఏప్రిల్ 2 (శ్రీ చక్ర): కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగణం (శక్తి సదన్)ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగణం సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మహిళలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొనారు.

## ఎస్సీ హాస్టళ్లు ఏర్పాటుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరెడ్డి కృషి అభినందనీయం,విద్యార్థి సంఘాలు హర్షం,

ఎమ్మిగనూరు, ఏప్రిల్, 2 (శ్రీ చక్ర):చాలా ఏళ్లుగా ఎమ్మిగనూరు పట్టణంలోని ఎస్సీ హాస్టళ్లు లేకపోవడం వలన చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు అని అనేక సార్లు గత వైసిపి ప్రభుత్వ హయాంలో కూడా పోరాటాలు చేయడం జరిగిందనీ,అప్పట్లో ఈ ఉద్యమంలో విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించడం జరిగిందనీ వారు అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరెడ్డికి ఈ విషయం తెలియజేయంగా,వెంటనే స్పందించి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు ఉన్నత అధికారాల దృష్టికి ఎమ్మెల్యే బీవీ తీసుకెళ్లడం వలన దీనికి సంబంధించిన పక్కా భవనాల ఏర్పాటుకు ప్రత్యేక నిధులను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్నటువంటి మీ లాంటి వారు మా నియోజకవర్గానికి దొరకడం ఎంతో అదృష్టమని వారు అన్నారు.అందుకు ఎమ్మెల్యే బీవీకి అభినందలు తెలపడం జరిగిందని విద్యార్థి సంఘాల నాయకులు రాజేష్, మాదిగ నాగరాజు ,ఖాజా,సురేష్, ఆఫ్రిది,రఘునాథ్,కృష్ణ,వెంకటేష్ తెలిపారు.అనంతరం ఎమ్మిగనూరులో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని మరియు బీసీ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని, ఎమ్మిగనూరు నుండి కంబలదిన్నె గ్రామం వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించి వెంటనే పనులను ప్రారంభించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీనికి ఎమ్మెల్యే బీవీ సానుకూలంగా స్పందించి త్వరలో పూర్తి చేస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించిన కర్నూలు టు టౌన్ పోలీసులు

### సిఐ నాగరాజారావు, పోలీసు సిబ్బందిని అభినందించిన..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, ఏప్రిల్ 2 (శ్రీచక్ర): కర్నూలు వీనస్ కాలనీకి చెందిన బాలజీ నివాస్ అపార్ట్ మెంట్ లో 6 సంవత్సరాల నుండి పి. ప్రభుదాస్ వాచ్ మెన్ గా పని చేస్తునన్నాడు. స్వంత గ్రామం లొద్దిపల్లె గ్రామం, ఓర్వకల్లు మండలం. అతని భార్య మాధవి అక్కడే పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. 1)పి. ప్రశాంతి ( 10) 6వ తరగతి, 2) పి .ప్రదీప్ (9) 3వ తరగతి, ఏపీ పొల్యూషన్ బోర్డ్ దగ్గర గవర్నమెంట్ హై స్కూల్ లో చదువుచున్నారు. రాత్రి అన్నం తినిపించిన తర్వాత పిల్లలు ఆడుకుంటూ బయటకు వెళ్ళి తప్పిపోయారు. అక్కడ రాత్రి చీకటిగా ఉండడంతో పక్కనే తెలిసిన బంధువులు ఉన్న సాయిసదన్ అపార్ట్ మెంట్ థర్డ్ ఫ్లోర్ కి వెళ్ళారు. బంధువులు లేకపోయే సరికి చీకటి పడడంతో అపార్ట్ మెంట్ నుండి కిందికి రాలేక అక్కడే ఉండిపోయారు. తల్లిదండ్రులు ఇద్దరు పిల్లలు తప్పిపోయారని కర్నూలు టు టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. కర్నూలు వెంకటరవణకాలనీలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావుకు ఈ విషయాన్ని తెలియజేశారు. చిన్నారులు సరదాగా ఆడుకుంటూ వెళ్లి ఇంటికి తిరిగి రాలేని స్థితిలో తప్పిపోయినట్లు పోలీసులు తెలుసుకుని చిన్నారులను ఆ తల్లిదండ్రులకు అప్పగించారు. చిన్నారులను అప్పగించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. తప్పిపోయిన పిల్లల సమాచారం అందుకున్న తక్షణమే స్పందించి వారి తల్లిదండ్రులకు అప్పగించడంలో చొరవ చూపిన కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు మరియు పోలీసు సిబ్బందిని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# రెండు నియోజకవర్గాలను అనుసంధానం చేసే ఎమ్మిగనూరు నుండి కంబలదీన్నె వరకు పూర్తిగా పాడైపోయిన రోడ్డును డబుల్ రోడ్డును మంజూరు చేయించండి,

### ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డికి విద్యార్థి సంఘాల కార్యకర్తల వినతి,





ఎమ్మిగనూరు,ఏప్రిల్,2 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూర్ పట్టణంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మిగనూర్ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఖాజా, రాజేష్ కృష్ణ,వెంకటేష్, రఘు,ఆఫ్రిది, సురేష్ మాట్లాడుతూ ఎమ్మిగనూర్ ,మంత్రాలయం నియోజకవర్గాలను అనుసంధానం చేసే ఎమ్మిగనూర్ పట్టణం నుండి కంబలదిన్నె గ్రామం వరకు వెళ్లే రోడ్డు అధ్వానంగా, గుంతలు గుంతలుగా తయారైందని గుంతలతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని వారు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు. గత ప్రభుత్వం 22 కోట్లతో డబుల్ రోడ్డు ప్రతిపాదన చేస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆరు కోట్లు మాత్రమే వెచ్చించి సింగల్ రోడ్డుకే పరిమితం చేయడం వలన ప్రమాదాలు మరింత ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అందువల్ల ఇటువైపు నుంచి ముఖ్యంగా ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామికి వెళ్లే భక్తులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మిగనూర్ నియోజకవర్గంలోనే నందవరం మండల పరిధి గ్రామాలైన జగ్గాపురం, బాపూరం మరియు హాలహర్వి గ్రామాలు సైతం ఇటు నుంచే ప్రయాణం చేస్తున్నారని అన్నారు. కావున సంబంధిత ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి మరియు రవాణా శాఖ మంత్రి గారి దృష్టికి అలాగే సీఎంఓ దృష్టికి తీసుకువెళ్లాలని వారు ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, వినయ్ ,రామన్న తదితరులు పాల్గొన్నారు.

# 17వ వార్డులో ఎమ్మెల్యేడాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి పర్యటన

### ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, డ్రైనేజీ, వాటర్ ట్యాంకులు, సీసీ రోడ్లు వేయాలని అధికారులకు ఎమ్మెల్యే అదేశం, మే నెలలో తల్లికి వందనం శ్రీకారం,









ఎమ్మిగనూరు,ఏప్రిల్, 2 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక 17వ వార్డు దోబీ ఘాట్ ప్రాంతంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి పర్యటించారు. వార్డులో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే తాగునీటి ట్యాంకర్లు, ఆ తర్వాత వాటర్ సిస్టమ్ ట్యాంక్ లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే అదే వార్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాసేపు పాఠశాలలో ఉన్న విద్యార్థులతో ముచ్చటించారు. సరైన సమయానికి భోజనం అందిస్తున్నారా లేదా అంటూ విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు మున్సిపల్ కొళాయి ఏర్పాటు చేయాలని అక్కడ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కి విన్నవించారు. వారం రోజుల్లో పాఠశాలకు తాగునీటి కొళాయిను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం కురువ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. వెంటనే దీనికి రహదారి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డును సుందరంగా తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క రోడ్డు కూడా వేసిన దాఖలాలు లేవని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి వార్డును అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. కుటుంబ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నామని, ఒకపక్క సంక్షేమం,మరోపక్క సంక్షేమం,మరోపక్క అభివృద్ధితో ముందుకు పోతున్నామని, మే నెలలో తల్లికి వందనం కార్యక్రమాన్ని శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అలాగే ఇప్పటికే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. వచ్చేనెల నుండి ఏటీఎం కార్డు సైజు మాదిరిగా రేషన్ కార్డును అందిస్తున్నామని తెలిపారు. అరులైన వారందరూ కూడా రేషన్ కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 17 వ వార్డు ఇంచార్జి జయన్న, 16వ వార్డు ఇంచార్జి దాదా సాహెబ్, నాయకులు కామార్తి మహేష్, జిలాని బాషా, కౌన్సిలర్ వహిద్, నాయకులు రంగస్వామి గౌడ్, అంజి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, డిఈ నీరజ, ఏఈ శరత్ చంద్ర, శానిటరీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్‌వోలు నిబద్ధతతో పనిచేయాలి

### కర్నూలు నియోజకవర్గ ఎన్నికల ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, ఏప్రిల్ 2 (శ్రీచక్ర): ఎన్నికల విధులను నిబద్ధతతో పనిచేయాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు బీఎల్‌వోలకు సూచించారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బీఎల్‌వోలకు వార్షిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఫాం 6, 7, 8 లను నింపటంపై పూర్తి అవగాహనతో ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు అవసరమనుకుంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. హ్యాండ్‌బుక్‌ను చదివి ఎన్నికల విధులు, నిబంధనలు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని బీఎల్వోకు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ వెంకట లక్ష్మి, సూపరింటెండెంట్లు మంజూరు భాష క్రిస్టోఫర్, డిప్యూటీ తహసిల్దార్ ధనుంజయ, ఆర్ఐలు భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.



# ‘వర్క్ ఫ్రం హోం’ సర్వేకు ప్రజలు సహకరించాలి

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ

కర్నూలు, ఏప్రిల్ 2(శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పౌరులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చేపట్టిన ‘వర్క్ ఫ్రం హోం’ సర్వేను నగరంలో జరుగుతుందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో 18 నుండి 50 ఏళ్లలోపు 2.73 లక్షల మంది పౌరులను సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని, ఇప్పటికి 1.73 లక్షల మందికి సర్వే పూర్తి అవ్వగా, మిగిలిన 1 లక్ష మందికి సర్వే చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నవారి వివరాలతో పాటుగా వారి అభిప్రాయాలను సైతం సచివాలయ సిబ్బంది సేకరించడం జరుగుతుందని, అందుకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కావున నగర ప్రజలు ఈ సర్వేకు సహకరించాలని అదనపు కమిషనర్ కోరారు.



## రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి – ఎమ్మెల్యే




జీలుగుమిల్లి ఏప్రియల్ 02 శ్రీ చక్ర భూముల రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు రెవెన్యూ అధికారులను ఆదేశించారు.బుధవారం మండలంలోని తాటియాకులగూడెం పంచాయతి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం లో నిర్వహించిన రీ సర్వే లో తప్పులు దొర్లయని వాటిని సరిచేసేల రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.అనంతరం గ్రామం లోని పలువురు రైతుల నుంచి అర్జీ లు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ వనమా.రాంబాబు,ఇంచార్జి తహసీల్దార్ ఉదయ్ భాస్కర్, రీ సర్వే డిప్యూటి తహసీల్దార్ పెద్దిరాజు,సర్వేయర్ రెడ్డి, వి ఆర్ ఒ పాషా,కార్యదర్శి వీరలక్ష్మి,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ ప్రమాణం స్వీకారానికి కాజులూరు బిజెపి శ్రేణులు





కాజులూరు, ఏప్రిల్ 2 (శ్రీచక్ర)రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన బిజెపి సీనియర్ నాయకులు జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు ప్రమాణస్వీకారం మహోత్సవానికి కాజులూరు మండల బిజెపి టీమ్ తరలి వెళ్ళింది, ముందుగా కాజులూరం నుంచి బయలుదేరి రాజమండ్రిలో ఆయన స్వగృహానికి చేరుకుని సోము వీర్రాజు కు శుభాకాంక్షలు తెలియజే సారు . అనంతరం అయిన వెనుక కాన్వాయ్ లో భారీ ర్యాలీలో కాజులూ రు మండల టీమ్ కూడా భాగస్వామ్యమై అమరావతి చేరుకున్నారు, అమరావతి చేరుకున్న తర్వాత నూతనంగా ఎమ్మెల్సీ పదవి ప్రమాణస్వీ కారం చేయనున్న వీర్రాజుని గజమాలతో బిజేపి నాయకులు సలాది వీరబాబు నేతృత్వంలో ఘనంగా సత్కరించి ప్రమాణం స్వీకార కార్యక్రమం లో పాల్గొన్నారు.అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాజులూరు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ, జగన్నాథగిరి ఎంపీటీసీ సభ్యురాలు కొప్పన లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు తలాటం అమ్మాజీ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిలు వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, మండల ఓబీసీ మోర్చా ఇంచార్జ్ జక్క శ్రీనివాస్, మండల ఎస్సీ మోర్చా ఇంచార్జ్, పినిపే సతీష్ చంద్ర ,,121వ పోలింగ్ బూత్ అధ్యక్షులు పుణ్యమంతుల నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల గళం శాసనమండలిలో వినిపించాలి!

### ఎమ్మెల్సీ ఆలపాటి రాజాకు మంత్రి సుభాష్ అభినందనలు



రామచంద్రపురం, ఏప్రిల్ 2 (శ్రీచక్ర)ఉమ్మడి కృష్ణ -గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా అత్యధిక మెజార్టీతో గెలిచి ఈరోజు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన ఆలపాటి రాజాని అమరావతిలో అభినందించిన రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ . అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులను అత్యంత మెజార్టీతో గెలిపించి కూటమి ప్రభుత్వ పాలనకు సహకరించిన పట్టభద్రులకు, విజయం కోసం పనిచేసిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మంత్రి సుభాష్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు పాలనపై అపారమైన నమ్మకంతో గత సార్వత్రిక ఎన్నికల్లోనూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లోను అత్యధిక మెజార్టీతో గెలిపించారని, ప్రజలు, పట్టభద్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని మంత్రి సుభాష్ అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు, ఉద్యోగ,ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.

# ద్రాక్షారామం పంచాయతిని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో

### వెల్ల పిహెచ్ సి లోనూ తనిఖీకిలు. లోపాలు సరిదిద్ది కోవాలని సూచనలు









రామచంద్రపురం, ఏప్రిల్ 2(శ్రీచక్ర)రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల ద్రాక్షారామం పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ మేరకు బుధవారం ఆమే మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా ఏర్పడిన గ్రామ సచివాలయాలు ద్వారా ప్రజలందరికీ ఇంటి ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఫలాలను పౌర సేవలను అర్హులందరికీ పారద ర్శకంగా అందిం చాలని ఆర్డీవో దేవరకొండ అఖిల గ్రామ సచివాలయ సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని ద్రాక్షారామం టు గ్రామ సచివాలయా న్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు సిబ్బంది యొక్క హాజరు రికార్డుల నిర్వహణ రిజిస్టర్ల నిర్వహణను స్వయంగా ఆమె పరిశీలించారు. అదేవిధంగా పౌరులకు అందిస్తున్న పౌరసేవలు పూర్తి స్థాయిలో అందు తున్నది లేనిది అనే విషయాలను లబ్ధిదారుల ద్వారా ఆరా తీశారు సచివాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చే ప్రజానీకంతో స్నేహభావంతో మర్యాదపూర్వ కంగా వ్యవహరిస్తూ సచివాలయ వ్యవస్థ పనితీరు పట్ల విశ్వస నీయతను పెంపొందిం చాలన్నారు ప్రజలకు అందుబాటులో ఉండి, పౌరులకు అవసరమైన సేవలను సకాలంలోఅం దించాల్సిన బాధ్యత సచివాలయసిబ్బందిపై ఉందన్నారు.సచివాలయ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహిస్తూప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలుప్రజలకుచేర్చడంతో పాటు ప్రజలకు వ్యవహరించాలన్నారు. పారదర్శకంగా అందించి జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు ఈ సచివాలయ వ్యవస్థ పూర్వపు పంచాయతీ సమితి వ్యవస్థకు అను గుణంగా రూపొందించబ డిందని ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పౌర సేవలను ఇంటిముంగిటే అందించి వ్యవస్థ ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాన్ని ఆమె తనిఖీ చేశారు ముందుగా హాజరు పట్టిని పరిశీలించి వైద్యులు సిబ్బంది సక్రమంగా విధులకు హాజరవుతున్నది లేనిది పరిశీలించారు అదేవి ధంగా సమయ పాలనతో రోగులకు సేవలు అంది స్తున్నది లేనిది రోగుల ద్వారా ఆరా తీశారు .అవుట్ పేషంట్ రిజిస్టర్ లను తనిఖీ చేసి ఎంత మంది రోజువారి రోగులు వైద్య సేవల నిమిత్తం వస్తున్నది పరిశీలించారు. అలాగే ప్రసూతి విభాగం లో నెలవారీగా కాన్పులు ఎన్ని నిర్వహిస్తున్నది రికార్డుల ఆధారంగా తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులైన జ్వరాలు ఇతర వ్యాధుల తీవ్రతను వైద్యులను అడిగి తెలు సుకున్నారు ల్యాబ్ లో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నది లేనిది పరిశీలించారు మందులు విభాగంలో అన్ని మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా లేదా బయటకు వెళ్లి రోగులను తెచ్చుకోమంటున్నది రోగుల ద్వారా ఆరా తీశారు .ఈ సందర్భంగా తనిఖీ అనంతరం ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ తీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉందని రికార్డుల ఆధారంగా చిన్నపాటి లోపాలను గుర్తించడం జరిగిందని వాటిని సరి చేసుకోవాలని వైద్యాధికారులకు హిత వు పలికారు. అనారో గ్యాలతో వచ్చే రోగులకు సంతృప్తి కొలమానంగా వైద్య సేవలు నిర్వహణ తీరు ఉండాలని ప్రభుత్వం పదేపదే చెబుతుందని ఆ దిశగా వైద్యులు రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె స్పష్టం చేశారు ఈ కార్య క్రమాలలో ఎంపీ డీవో పద్మావతి ఈవో పీఆర్డి సెల్టన్ రాజు సర్పంచ్ అరుణ వైద్యులు డాక్టర్ ప్రసన్న డాక్టర్ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల జీవనోపాధి అభివృద్దే లక్ష్యం వెలుగు ఏపిఎం అనీలా వెల్లడి







కోట ఏప్రిల్ 2 (శ్రీ చక్ర ): ప్రభుత్వం అందించే రుణాల ద్వారా స్వయం సహాయక సంఘాలు జీవనోపాధి అభివృద్ధి చెందడమే లక్ష్యమని వెలుగు ఏపిఎం అనిలా అన్నారు.ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో వెలుగు ఏపీఎమ్ అనీలా ఆధ్వర్యంలో మండలంలోని స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి)సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వం అందించే రుణాల ద్వారా ఆర్థిక సాయం పొంది జీవనోపాధి ఎలా మెరుగుపడాలనే వాటిపై పలు రకాల కార్యక్రమాలను చేపడుత న్నారు.అంతేకాకుండా గ్రామీణ స్వయం సహాయక బృందాలను ప్రోత్సహించే లక్ష్యంతో లైవ్లీహుడ్ శిక్షణ కార్యక్రమం పై వెలుగు ఏపి ఎం అనీలా అవగాహన కల్పించారు .ఈ శిక్షణా కార్యక్రమానికి 10 గ్రామ సంఘాల ఎన్యూ మారేటర్స్,వి వో ఏ లు,వెలుగు సీసీలు హాజరయ్యారు.స్వయం సహాయక సంఘాల సభ్యుల కు ఎలాంటి వ్యాపారాలు చేసుకుంటే జీవనోపాధిలో మెరుగువడే విధంగా ఆయా సభ్యులు కు పలు కార్యక్రమాలపై సూచనలు,సలహాలను అందజేస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రత్యక్షంగా స్థానిక వెలుగు ఏపీఎం అనీలా గ్రామ సభ్యులు, ఈవోఏలు,సీసీలతో క్షుణ్ణంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు భాస్కర్,శంకరయ్య,ప్రసాద్, అలివేలమ్మ,వి ఓ ఏ,స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు.

## అనుమతులు లేకుండా ఇటుక బట్టీల తయారీ కు మట్టి తరలింపు





కోట ఏప్రిల్ 2 (శ్రీ చక్ర) : కోట మండలంలోని తిమ్మనాయుడపాలెం వద్ద ఓ ఇటుక బట్టీల యజమాని స్థానిక అధికారుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కర్లపూడి గ్రామం నుండి తిమ్మనాయుడు పాలెం ఇటుక బట్టీల వద్దకు భారీగా ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు.గత రెండు రోజుల నుండి మట్టిని తరలిస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక అధికారులు స్పందించి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకుని తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# 2న ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవం

విజయవాడ,ఏప్రిల్2(శ్రీ చక్ర) ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2 వ తేదీన ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. 2008 నుంచి దీనిని ఆచరిస్తున్నారు. ఆటిజమ్ పై 18 డిసెంబర్ 2007 న ఆమోదించిన ఒక తీర్మానం ద్వారా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ ఆటిజమ్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించడం ప్రారంభించింది. ఈ వ్యాధితో బాధపడే పెద్దలు,ప్రత్యేక అవసరాలు గల పిల్లల జీవితాలను మెరుగుపరచి, వారికి తోడ్పాటును అందించడం కోసం ఈ తీర్మానాన్ని ఆమోదించారు. ఆటిజమ్ అంటే.. కొందరు పిల్లలు ఎవరితోనూ కలవకపోవటం, ఒంటరిగా ఉండటానికే ఇష్టపడుతుండటం, సరిగా మాట్లాడలేకపోతుండటం వంటి భిన్న లక్షణాలను కలిగి ఉంటే వారికి ఆటిజమ్ ఉన్నట్టు. ఆటిజమ్ భిన్న విభాగాలకు విస్తరించిన ఎదుగల సమస్య. దీన్నే పర్వేసివ్ డెవలప్‌మెంటల్ డిజార్డర్స్ అంటారు. వీరందరిలోనూ కొన్ని రకాల లక్షణాలు ప్రత్యేకంగా కనబడతాయి. కొన్ని అంశాల్లో ఎదుగుదల అస్తవ్యస్త మవుతుంది.గుర్తించేదెలా. మరీ చిన్నవయసులో.. అకారణంగా నిరంతరంగా ఏడ్వటం గంటల తరబడి స్తబ్దుగా ఉండటం.. తల్లి దగ్గరకు తీసుకుంటున్నా పెద్దగా స్పందించకపోవటం.. పరిచిత వ్యక్తులను చూడగానే నవ్వక పోవటం? తల్లిదండ్రులు రమ్మని చేతులు చాచగానే ఉత్సాహంగా ముందుకు రావాల్సిన పిల్లల్లో అలాంటి స్పందనలేవీ కనిపించకపోవటంకాస్త పెద్దవయసులో..? మిగతా పిల్లలతో కలవకపోవటం పిలిస్తే పలకకపోతుండటం.. పెరిగే కొద్దీ ఒంటరిగా ఉండటానికే ఎక్కువగా ఇష్టపడుతుండటం..మనుషుల కంటే బొమ్మలు, వస్తువుల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండటం ఎవరైనా పలకరించినా వెంటనే సమాధానం ఇవ్వకపోవటం? కళ్లలో కళ్లు పెట్టి చూడకపోతుండటం.. ముఖంలో భావోద్వేగాలేవీ చూపించకపోతుండటం స్పీచ్ థెరపీ, లాంగ్వేజ్ స్టిమ్యులేషన్:? ఒక పద్ధతి ప్రకారం ఉదయం నుంచి రాత్రి వరకూ పిల్లలతో మాట్లాడుతుండటం, చూడటాన్ని అలవాటు చేసేందుకు శిక్షణ, అలాగే మలమూత్ర విసర్జన కోసం టాయ్ లెట్ ట్రైనింగ్ వంటివన్నీ పద్ధతి ప్రకారం నేర్పిస్తారు. క్రమేపీ స్థాయిలను పెంచుకుంటూ వెళతారు. దీంతో మెదడులో లోపం క్రమేపీ సర్దుకుంటుంటుంది.

## ఏరియా ఆసుపత్రిలో టిబి స్కిన్ టెస్ట్టులు.



రామచంద్రపురం, ఏప్రిల్ 2 (శ్రీచక్ర)క్షయవ్యాధి గ్రస్తుల (టి.బి.) పేషెంట్స్ కుటుంబ సుభ్యులకు వ్యాధి నియంత్రణ నిరోధక చర్యలలో భాగంగా రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ నందు డాక్టర్ ఎస్ . ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆర్ ఎం ఓ డాక్టర్ చక్రదర్ సమక్షంలో సివై టిబి స్కిన్ టెస్టులు 10 మంది నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి.పి. యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపికృష్ణ, పి.పి.యునిట్ సిబ్బంది, రామచంద్రపురం టిబి యూనిట్ ఎస్టీపి లీలా, ఎల్ టి శ్రీనివాస్,ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన స్మశానానికి హద్దులు ఏర్పాటు



కోట ఏప్రిల్ 2 (శ్రీ చక్ర) : కోట మండలంలోని అల్లంపాడు పంచాయతీ పరిధిలో ఉన్న చీకళ్లదిబ్బ గ్రామంలో ఇటీవలన స్మశానం కొరకు గూడూరు సబ్ కలెక్టర్రాఘవేంద్రమీనన్‌కు గ్రామస్తులు అర్జీ పెట్టుకోవడం జరిగింది.ఈ నేపథ్యంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ ఆదేశాల మేరకు బుధవారం కోట తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు సంఘటన స్థలానికి చేరుకుని అల్లంపాడు పంచాయతీ చీకళ్లదిబ్బలో 54.2 సర్వే నంబర్ లో 1.2 సెంట్లుస్మశానంఆక్రమణకుగురైనట్లుపరిశీలించారు.అయితే తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు,వీఆర్వో కృష్ణ,సర్వేయర్ గోపిరెడ్డి ల సమక్షంలో ఆక్రమణకు గురైన 1.2 సెంట్లు భూమికి హద్దులు ఏర్పాటు చేసి మేకులు నాటారు.అంతేకాకుండా స్మశానానికి వెళ్లే బాటను కూడా ఆక్రమణకు గురికావడంతో దానిని కూడా హద్దులు ఏర్పాటు చేశామని తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు తెలిపారు.ప్రస్తుతం స్మశాన సమస్యను రెవెన్యూ అధికారులు పరిష్కరించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## కొడాలి నానికి బైపాస్ సర్జరీ

### ఆరోగ్యం నిలకడగానే ఉందన్న వైద్యులు

ముంబై,ఏప్రిల్2(శ్రీ చక్ర) గత కొద్దిరోజుల నుంచి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానికి గుడె ఆపరేషన్ జరిగింది. ఆయన గుండె ఆపరేషన్ చేయించుకోవడానికి ముంబైకి వెళ్లారు. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో చేరారు. అక్కడి వైద్యులు తాజాగా కొడాలి నానికి బైపాస్ సర్జరీ చేశారు. సర్జరీ విజయవంతం అయింది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. మరికొన్ని రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు గుండెకు సంబంధించిన సమస్య వచ్చినట్లు– గుర్తించారు. ఆయన గుండెల్లో మూడు వాల్వ్ పూడుకు పోయినట్లు– తెలుస్తోంది. గత ఐదు రోజుల నుంచి ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు.

# సుహాసినికే టీడీపీ పగ్గాలు



హైదరాబాద్, ఏప్రిల్ 2 (శ్రీచక్ర) తెలుగుదేశం పార్టీని మరో 50 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లాలి అన్నది చంద్రబాబుప్లాన్. తన వయసు రీత్యా ఆయన భవిష్యత్తు ప్రణాళిక వేస్తున్నారు. నారా లోకేష్ ను ప్రమోట్ చేస్తూనే.. నందమూరి కుటుంబాన్ని కొలుపుకేల్లాలని భావిస్తున్నారు. తద్వారా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దే పనిలో పడ్డారు చంద్రబాబు ఏపీ రాజకీయాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. అటు వెండితెరను సైతం ఏలింది ఆ కుటుంబం. అయితే ఇప్పుడు నందమూరి కుటుంబం నుంచి సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేదు. అదే ఆ కుటుంబ అభిమానులకు లోటు. తెలుగుదేశం పార్టీలో నందమూరి కుటుంబం ప్రాతినిధ్యం పెరగాలన్నది వారి నుంచి వస్తున్న డిమాండ్. అయితే దీనిని పరిగణలోకి తీసుకున్నారట చంద్రబాబు. అందుకే నందమూరి కుటుంబానికి కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మరోవైపు నందమూరి కుటుంబంలో ఉన్న విభేదాలు ఒక్కొక్కటి సమసి పోతుండగా.. తామంతా ఒక్కటేనని చెప్పేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొన్నటికి మొన్న నారా లోకేష్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీ తో హల్చల్ చేశారు. అది మరవక ముందే నందమూరి కళ్యాణ్ రామ్ టిడిపి జెండా చేత పట్టుకొని సందడి చేశారు. తద్వారా విభేదాలు అన్నవి ఊహాగానాలే తప్ప.. నిజం కాదని తేల్చి చెప్పే ప్రయత్నం చేశారు.గత కొద్దిరోజులుగా నందమూరి యువ హీరోలు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ లు తెలుగుదేశం పార్టీకి దూరంగా ఉన్నారు. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ సైతం వారిని పట్టించుకున్న దాఖలాలు లేవు. వారి ప్రస్తావన కూడా తేవడానికి ఆయన ఇష్టపడడం లేదు. విభేదాలు తారాస్థాయికి చేరిపోయాయి అన్నది పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే బాలకృష్ణకు పద్మ అవార్డు లభించింది. బాల బాబాయ్ అంటూ జూనియర్ ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణ్ రామ్ అయితే తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీని మరో 50 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లాలి అన్నది చంద్రబాబు ప్లాన్. తన వయసు రీత్యా ఆయన భవిష్యత్తు ప్రణాళిక వేస్తున్నారు. నారా లోకేష్ ను ప్రమోట్ చేస్తూనే.. నందమూరి కుటుంబాన్ని కొలుపుకేల్లాలని భావిస్తున్నారు. తద్వారా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దే పనిలో పడ్డారు చంద్రబాబు. ప్రస్తుతం సినిమాల్లో బిజీగా ఉన్నారు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్. వారిని ఇబ్బంది కలిగించకుండా నందమూరి కుటుంబాన్ని ఉపయోగించుకోవాలన్నదే చంద్రబాబు వ్యూహంగా తెలుస్తోంది.తెలంగాణలో టిడిపిని బలోపేతం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. 2023 ఎన్నికలకు ముందు తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ఉండేవారు. అయితే ఆ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆయన పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయారు. అప్పటినుంచి తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు పదవి ఖాళీగాఉంది.ఆపదవినినందమూరికుటుంబానికి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసినికి బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఆమె 2018 ఎన్నికల్లో టిడిపి తరఫున కూకట్పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. పార్టీలో చాలా యాక్టివ్ గా ఉంటూ వచ్చారు. అందుకే ఆమెకు బాధ్యతలు అప్పగించడం ద్వారా నందమూరి కుటుంబాన్ని కలుపుతున్నట్లు సంకేతాలు ఇవ్వనున్నారట చంద్రబాబు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.


## 38 సొరంగాలు.. 927 వంతెనలు దాటుకుంటూ.. వందే భారత్ ట్రైన్



శ్రీనగర్, ఏప్రిల్ 2(శ్రీచక్ర) , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న కాత్రా నుండి కాశ్మీర్‌కు మొదటి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించను న్నారు. దీనితో 272 కి.మీ. పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. జమ్మూ రైల్వే స్టేషన్‌లో మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున జమ్మూ-కాత్రా-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదట కాత్రా నుండి నడుస్తుంది. రైలు లింక్ ప్రాజెక్ట్ గత నెలలో పూర్తయిందని అధికారులు తెలిపారు. జనవరిలో కాత్రా- కాశ్మీర్ మధ్య రైలు సేవను రైల్వే భద్రతా కమిషనర్ ఆమోదించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ జమ్మూ అండ్ శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, ఈ ప్రాంతానికి ఆధునిక, సమర్థవంతమైన రైలు సేవలను అందిస్తుందని అధికారులు చెబుతున్నారు.దీని గురించి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న ఉధంపూర్ చేరుకుంటారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనను ఆయన సందర్శించి ప్రారంభిస్తారు. దీని తర్వాత ఆయన కాట్రా నుండి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. దీనితో కాశ్మీర్‌కు ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ కోసం చాలా కాలంగా ఉన్న డిమాండ్ నెరవేరుతుంది. ప్రస్తుతం లోయలోని సంగల్దాన్, బారాముల్లా మధ్య, అలాగే కాట్రా నుండి దేశవ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాలకు మాత్రమే రైలు సేవలు నడుస్తున్నాయని తెలిపారు.కాశ్మీర్‌ను రైలు ద్వారా అనుసంధానించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 1997లో ప్రారంభమైందని అధికారులు తెలిపారు. కానీ భౌగోళిక, భౌగోళిక, వాతావరణ సంబంధిత సవాళ్ల కారణంగా దీని పూర్తి ఆలస్యం అయింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 119 కి.మీల టీ-49 సొరంగం అత్యంత పొడవైనది. అలాగే, ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో 927 వంతెనలు సైతం ఉన్నాయి. వీటిలో చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన కూడా ఉంది. దీని ఎత్తు 359 మీటర్లు కాగా, పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 35 మీటర్లు ఎక్కువ.

## గురువు చంద్రబాబు బాటలో.. శిష్యుడు రేవంత్‌రెడ్డి : జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 2(శ్రీచక్ర) కేసీఆర్ హరితహారం చేస్తే.. కాంగ్రెస్ హరిత సంహారం చేస్తోందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ వ్యవహారంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న జంతువులు చిత్రహింసలకు గురవుతున్నాయని.. తమ బాధ్యత కాకపోయినా విద్యార్థులు పోరాటం చేస్తున్నారన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి.. పోలీసులను అడ్డుకోవచ్చన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి నాటకం ఆడుతున్నాయని.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు చిత్తశుద్ధి ఉంటే సెంట్రల్ యూనివర్సిటీలోకి రాకుండా పోలీసులను అడ్డుకోవచ్చన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ అధికారిగా వీసీ ఉంటారని.. డ్రోన్ కేమెరాలతో జేసీబీ వీడియోలు తీస్తే ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారన్నారు.బీజేపీ సహాయంతోనే రేవంత్ రెడ్డి 400 ఎకరాల భూమిని తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, పార్కులను, అడవులను ప్రభుత్వం అమ్ముతుందా ? అని ప్రశ్నించారు. సెంట్రల్ యూనివర్సిటీపై రేవంత్ రెడ్డికి హక్కు లేదని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్ని ఎకరాలు ఉన్నాయో ఇప్పటి వరకు తెలియదన్నారు. ఫోర్త్ సిటీలో, ఫ్యూచర్ సిటీలో భూమి ఇచ్చుకోవచ్చు కదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గురువు లాగా అద్భుతమైన ఫోర్త్ సిటీ కడతామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. 400 ఎకరాలు ప్రభుత్వానిది అయితే దొంగల్లాగా అర్ధరాత్రి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. 400 ఎకరాల భూముల్లో ప్రభుత్వ పెద్దల చీకటి కోణం ఉందని.. 400 ఎకరాల భూమిపై చీకటి ఒప్పందం ప్రభుత్వం చేసుకుందని ధ్వజమెత్తారు. ఐటీ పార్కులు



ఫోర్త్ సిటీలో ఎందుకు కట్టకూడదు..? చాలా ఐటీ పార్కుల్లో స్థలం ఉందని.. గురువు రియల్ ఎస్టేట్ దందా కోసం భూమిని ప్రైవేటు వాళ్లకు కట్టబెట్టారో ఇప్పుడు శిష్యుడు అదే బాటలో నడుస్తున్నారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో మూడు చెరువులు ఉన్నాయని.. హైడ్రా, రంగనాథ్ ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదన్నారు. సేవ్ హెచ్‌సీయూ అనే స్లోగన్‌కు ఐదులక్షల మంది మద్దతు తెలిపారని.. ఐదు లక్షల మంది పేయిడ్ బ్యాచేనా? అంటూ ధ్వజమెత్తారు.బీఆర్ఎస్, కేటీఆర్‌పై విషం కక్కడం ఎందుకు?? ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ మద్దతు కోరడం విద్యార్థులు చేసిన తప్పా..? అంటూ నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటం రాహుల్ గాంధీకి తెలియడం లేదా..? చెల్లింపుల కోసమే రాహుల్ గాంధీ మాట్లాడటం లేదా..? హెచ్‌సీయూలో జరుగుతున్న మారణకాండను ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము కోర్టుల్లో ఫైట్ చేయకుండా తీర్పు వచ్చిందా ? అంటూ ప్రశ్నించారు. కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం ఏం చేస్తోందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గొప్ప పని ఏంటి..? అని నిలదీశారు. రైతుబంధు పేరు చెప్పి తెచ్చిన నక్కలు అయితే జంతువులు కాదా..? తెలంగాణలో మీ లాంటి గుంట నక్కలు ఉన్నాయన్నారు.

# క్లైమాక్స్‌కు విస్తరణ ఎపిసోడ్

హైదరాబాద్, ఏప్రిల్ 2(శ్రీచక్ర) తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ ఎట్టకేలకు క్లైమాక్స్‌కు చేరుకుంది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టి పట్టుదలతో కనిపిస్తున్నారు. అయితే క్యాబినెట్ విస్తరణ వేళ మంత్రుల పోర్టుఫోలియోల్లో కూడా మార్పులు తప్పవంటూ ఒక చర్చ పొలిటికల్ సర్కిళ్ల చక్కర్లుకొడుతోంది. కొందరు మంత్రులు సైతం తమ శాఖలను మార్చాలంటూ రిక్వెస్ట్ చేస్తున్నారట. మరోవైపు మంత్రుల పనితీరు ఆధారంగా మార్పులు తథ్యమని బలమైన టాక్ గాంధీభవన్‌లో వినిపిస్తోంది. ఐతే ఎవరెవరి శాఖలు మారుతాయనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. సామాజిక సమీకరణలంటూ నేతలు ట్విస్ట్ ఇస్తే.. పోర్టుఫోలియోలో ఛేంజేస్ అంటూ హైకమాండ్ రివర్స్ షాక్ ఇస్తోంది. మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్ ఫోలియోలు కూడా మారుస్తామంటూ అధిష్టానం లీకులు ఇస్తోందనేది గాంధీభవన్‌లో వినిపిస్తోన్న గాసిప్.చాలాకాలంగా పెండింగ్ పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎవరెవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై కన్‌క్లూజన్‌కు వచ్చేసింది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ ఉంటుందని ఇప్పటికే రాజ్‌భవన్‌కు ప్రభుత్వవర్గాలు సమాచారమిచ్చాయట. ఇదిలా ఉంటే మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్‌ఫోలియోలు కూడా మారుస్తారనే ప్రచారం మొదలైంది.. ప్రస్తుతం ఉన్న శాఖలతో పాటు సీఎం దగ్గరున్న శాఖలను కేటాయించే విషయంపై కూడా అధిష్టానం దగ్గర చర్చ జరిగిందట.మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఖాళీగా ఉన్న ఆరు బెర్తుల్లో నాలుగింటిని భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. కొత్తగా నలుగురు మంత్రులు వచ్చి చేరాక .. శాఖల కేటాయింపు చేయాల్సి ఉంటుంది. అయితే పాత మంత్రులు కొందరు తమ శాఖలను మార్చాలని కోరుతుండగా.. మరోవైపు సీఎం సైతం పనితీరు ఆధారంగా శాఖల మార్పులు చేర్పులు చేయాలని చూస్తున్నారట. ఈ విషయాన్ని ఇప్పటికే పార్టీ అధిష్టానానికి చెప్పి గ్రీన్ సిగ్నల్ తీసుకున్నారట ముఖ్యమంత్రి. ఇదే విషయంపై సహచర మంత్రులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భేటీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇండికేషన్ కూడా ఇచ్చారట.శాఖల విషయంలో కొందరు మంత్రులు కాస్త అసంతృప్తిగా ఉన్నారని గాంధీభవన్‌లో వినిపిస్తున్న టాక్. ముఖ్యంగా ఆర్థికశాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన శాఖను మార్చాలని కోరుతున్నారట. ఈ మధ్య కాలంలో ఫైనాన్స్ బిల్లులకు సంబంధించి పొలిటికల్ సర్కిళ్లలో రకరకాల చర్చలకు దారి తీస్తోంది. ఏకంగా అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కమిషన్ల ప్రభుత్వమని.. బిల్లులు క్లియర్ చేయడానికి ఆర్థికశాఖ 20శాతం కమిషన్ తీసుకుంటుందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలాంటి ఆరోపణలు ఎక్కువ అవుతుండటంతో.. ఆర్థికశాఖ నుంచి దూరంగా ఉండాలని భావిస్తున్నారట భట్టి. అందుకే ఈ శాఖ మరెవరికైనా ఇవ్వాలని కోరుతున్నారట.ఇక ఇరిగేషన్‌శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా తన శాఖ మార్చాలని హైకమాండ్‌ను రిక్వెస్ట్ చేస్తున్నారట. అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ సైతం తనకు శాఖ మార్చి విద్యాశాఖను ఇవ్వాలని కోరుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మరోవైపు పొంగులేటి దగ్గర ఉన్న శాఖల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం జరుగుతోంది.ఇక ఇద్దరు మహిళా మంత్రులు సైతం తమ శాఖల్ని మార్పులు చేయాలని కోరుతున్నారట. మంత్రి సీతక్క తనకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కావాలని కోరుతున్నారు. ఒక ఎస్టీ మహిళగా తమ వర్గానికి చెందిన శాఖను ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తున్నారు. మరో మహిళా మంత్రి కొండా సురేఖ సైతం తన దగ్గర ఉన్న దేవదాయ, అటవీశాఖ కాకుండా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కావాలని కోరుతున్నారట.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొండా సురేఖకు కోసం ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక అమాత్య బెర్తులు కన్ఫామ్ అని కాన్ఫిడెంట్‌గా ఉన్న వారు సైతం శాఖల విషయంలో ముఖ్యమంత్రికి తమ ఆలోచనలను చెప్పారట. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు హోంశాఖ కావాలని బాహాటంగానే చెబుతున్నారు. మరోవైపు శాఖల పనితీరు.. కొందరు మంత్రులపై వస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో.. శాఖల మార్పులు చేర్పులు చేయాలని సీఎం రేవంత్ కూడా గట్టి పట్టుదలతో ఉన్నారట. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాత, కొత్త వారికి శాఖల కేటాయింపుల సందర్భంగా మార్పులు, చేర్పులు ఖాయమనే చర్చ జరుగుతోంది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశం తుదిదశకు వచ్చినప్పటికీ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. క్లైమాక్స్‌లో ఛాన్స్ కొట్టేసేందుకు కొందరు ట్రై చేస్తుంటే.. మంత్రిగా బెర్త్ కన్ఫామ్ అయినవారు శాఖలపై దృష్టి పెట్టారు. మరోవైపు సీనియర్ మంత్రులు కూడా తమ శాఖలు మార్చాలని కోరుతున్నారు ఎలా ఉన్నా కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.

# యోగి వర్సెస్ స్టాలిన్...

లక్నో, ఏప్రిల్ 2(శ్రీచక్ర) , జాతీయ విద్యా విధానంలోని త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మధ్య వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని కొన్ని పాఠశాలల్లో తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, బెంగాలీ, మరాఠీ వంటి భాషలను బోధిస్తున్నామని, దీనివల్ల ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టిస్తున్నామని ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. 'ఇలా చేయడం వల్ల రాష్ట్రం చిన్నదైపోతుందా?' అని ప్రశ్నిస్తూ, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పించారు. స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం స్టాలిన్ త్రిభా షా విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని, ఇది యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆరోపించారు.యోగి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం స్పందించారు. 'యూపీలో తమిళం బోధించే ఉపాధ్యాయులు ఎంత మంది ఉన్నారు? తమిళం నేర్చుకునేందుకు ఎంత మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు?' అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. తమిళనాడు విద్యార్థులు హిందీని తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్రానికి వచ్చే కార్మికులు తమిళం నేర్చుకోవాలని, హిందీని బలవంతంగా రుద్దే ఆలోచనను విరమించాలని ఆయన డిమాండ్ చేశారు.త్రిభాషా విధానంపై యోగి, స్టాలిన్ మధ్య ఇటీవల మాటల యుద్ధం తీవ్రమైంది. స్టాలిన్ ఓటు బ్యాంకు భయంతోనే ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని యోగి విమర్శించగా, స్టాలిన్ దీనిని 'పొలిటికల్ డార్క్ కామెడీ'గా అభివర్ణించి ఎద్దేవా చేశారు. ఔఇఖ?2020లోని త్రిభాషా సూత్రం ప్రకారం, విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలి, అందులో రెండు జాతీయ భాషలు ఉండాలని కేంద్రం చెబుతోంది. అయితే, హిందీని బలవంతంగా రుద్దడానికే ఈ విధానం తెచ్చారని తమిళనాడు వంటి రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి.వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భాషా విధానం రాజకీయ, సాంస్కృతిక సున్నితత్వాలను తాకుతుండటంతో, ఈ అంశంపై రాష్ట్రాలు, కేంద్రం మధ్య సమన్వయం కీలకంగా మారింది. త్రిభాషా విధానం విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందా లేక భాషా వివాదాలను మరింత రెచ్చగొడుతుందా అనేది చూడాల్సి ఉంది.



## కంచె గచ్చిబౌలి భూముల్లో రేపటి దాకా ఎలాంటి పనులు చేయొద్దు.. రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 2(శ్రీచక్ర) కంచె గచ్చిబౌలి భూముల్లో గురువారం వరకు ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రభుత్వం గతేడాది జీవో 54 తీసుకువచ్చిందని.. దాని ద్వారా 400 ఎకరాలను టీజీఐఐసీకి అప్పగించారని తెలిపారు. చెట్లను కొట్టేసి, భూమిని చదును చేస్తున్నారని.. అటవీ ప్రాంతాన్ని కొట్టేయాలంటే నిపుణుల కమిటీ వేయాల్సిందేనన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు పని చేస్తున్నారని, సుప్రీంకోర్టు తీర్పునకు లోబడే ప్రభుత్వాలు పని చేయాలన్నారు.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 2004లో ఈ భూమిని ఐఎంజీ అకాడమీకి అప్పగించారని, ఒప్పందం ప్రకారం ఐఎంజీ ఆ భూములను వినియోగించలేదని తెలిపారు. ఐఎంజీకి కేటాయించిన భూములను అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని, ఈ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా లేదని, ఈ భూమికి ఆనుకొని ఉన్న హెచ్‌సీయూ భూముల్లో భారీ భవనాలు నిర్మించారన్నారు. ఈ భూమికి సమీపాన నాలుగు హెలీప్యాడ్‌లు ఉన్నాయని, హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో పాములు, నెమళ్లు, చెట్లు ఉన్నాయంటూ ఏజీ వాదనలు వినిపించారు. పిటిషనర్ల వాదనలను బట్టి ఆయా ప్రాంతాలను అటవీ భూమిగా ప్రకటించాలని.. ఈ లెక్కనా హైదరాబాద్ మహానగరంలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదన్నారు. రేపటికి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేయొద్దని ఆదేశించింది.



# స్పోర్ట్స్ న్యూస్

## పాయింట్ల పట్టికలో రెండోస్థానికి దూసుకెళ్లిన పంజాబ్ కింగ్స్..! ఎనిమిదో ప్లేస్‌కి దిగజారిన సన్‌రైజర్స్..!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ) 2025 సీజన్ కొనసాగుతున్నది. ఇప్పటి వరకు 13 మ్యాచులు పూర్తయ్యాయి. ఇందులో పలు జట్లు మూడేసి చొప్పున మ్యాచులు ఆటగా.. మరికొన్ని జట్లు రెండేసి మ్యాచులు ఆడాయి. 18వ సీజన్‌లో పాయింట్ల పట్టికలో బెంగళూరు రాయల్ చాలెంజర్స్ అగ్రస్థానంలో కొనసాగుతున్నది. కొత్త కెప్టెన్‌తో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ ఆడిన రెండు మ్యాచుల్లోనూ విజయం సాధించి.. పాయింట్ల పట్టికలో రెండోస్థానానికి చేరుకుంది. మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విజయంతో నాలుగు పాయింట్లు సాధించి పాయింట్స్ టేబుల్‌లో రెండోస్థానానికి చేరింది. ఇక డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ మూడు మ్యాచుల్లో రెండు ఓటములు, ఒక విజయంతో అట్టడుగుకు చేరింది.ఐపీఎల్‌లో భాగంగా లక్నోలోని ఎకానా స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 16.2 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసి మ్యాచ్‌ని గెలిచింది. ఐపీఎల్‌లో పంజాబ్ నాలుగోసారి తొలి రెండు మ్యాచుల్లో విజయం సాధించడం విశేషం. అంతకు ముందు 2014, 2017, 2023 సీజన్లలో మాత్రమే తొలి రెండు మ్యాచుల్లో విజయం సాధించింది.ఇక రాయల్ చాలెంజర్స్ బెంగళూరు పాయింట్ల పట్టికలో తొలి స్థానంలో ఉన్నది. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు మూడోస్థానంలో ఉన్నది. అయితే, రెండు జట్లు ఆడిన రెండు మ్యాచుల్లోనూ విజయం సాధించాయి. ఆయా జట్ల ఖాతాల్లో రెండేసి పాయింట్లు ఉండగా.. మెరుగైన రన్ రేట్ కారణంగా ఆర్‌సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నది. ఆర్‌సీబీ ఖాతాలో నాలుగు పాయింట్లతో పాటు +2.266 రన్ రేట్‌ను కలిగి ఉంది. ఇక ఢిల్లీ నాలుగు పాయింట్లతో పాటు +1.320 రన్ రేట్ ఉన్నది. పంజాబ్ జట్టు ఖాతాలో నాలుగు పాయింట్లతో పాటు +1.485 రన్ రేట్‌తో రెండోస్థానంలో ఉన్నది. ఇక గుజరాత్ నాలుగు, ముంబయి ఇండియన్స్ ఐదు, లక్నో సూపర్ జెయింట్స్ ఆరు, ఎస్‌ఆర్‌హెచ్ ఎనిమిదో స్థానంలో ఉన్నది. అయితే, ఐపీఎల్‌లో తొలి రౌండ్ ముగిసే వరకు పాయింట్ల పట్టికలో అగ్రస్థానం కొనసాగిన హైదరాబాద్ రెండు మ్యాచుల్లో ఓటమి కారణంగా ఎనిమిదో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం ఎస్‌ఆర్‌హెచ్ ఖాతాలో కేవలం 2 పాయింట్లు ఉండగా.. -1.112 రన్ రేట్ ఉన్నది. ఇక రాజస్థాన్ రాయల్స్ తొమ్మిది, కేకేఆర్ పదో స్థానంలో నిలిచాయి.ఐపీఎల్‌లో మంగళవారం వరకు జరిగిన మ్యాచుల తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ బ్యాట్స్‌మన్ నికోలస్ పూరన్ ఆరెంజ్ క్యాప్ రేసులో ముందంజలో ఉన్నాడు. పూరన్ మూడు మ్యాచుల్లో 219.76 స్ట్రయిక్ రేట్‌తో 189 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు 17 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. అత్యధిక వ్యక్తిగత స్కోరు 75 పరుగులు. ఇక ఆ తర్వాతి స్థానంలో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఉన్నాడు. రెండు మ్యాచ్‌ల్లో 149 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 97 నాటౌట్. చెన్నై సూపర్ కింగ్స్ స్పిన్నర్ నూర్ అహ్మద్ ప్రస్తుతం పర్పుల్ క్యాప్ రేసులో ముందున్నాడు. ఇప్పటివరకు మూడు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. రెండవ స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఉన్నాడు. రెండు మ్యాచ్‌ల్లో ఎనిమిది వికెట్లు తీశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టార్క్ ఐదు వికెట్లు తీసిన విషయం తెలిసిందే. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండోస్థానానికి చేరుకున్నాడు.

## ఐపీఎల్ మ్యాచ్‌లో లెటర్ రైటింగ్ సంకేతం.. లక్నో బౌలర్‌కు ఫైన్ విధించిన బీసీసీఐ




లక్నో: ఐపీఎల్‌లో లక్నోతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. అయితే ఆ మ్యాచ్‌లో అనుచితంగా ప్రవర్తించిన లక్నో సూపర్ గెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ రాఠీ .. బీసీసీఐ జరిమానా విధించింది. మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఓ డీమెరిట్ పాయింట్ కూడా జోడించారు. పంజాబ్ కింగ్స్ బ్యాటర్ ప్రియాన్ష్ ఆర్యను ఔట్ చేసిన తర్వాత .. అతని వద్దకు వెళ్లి లెటర్ రైటింగ్ సంకేతం చేస్తూ బ్యాటర్‌ను అవమానించాడు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు రాఠీకి జరిమానా విధిస్తున్నట్లు బీసీసీఐ తెలిపింది.ఏకనా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో లక్నో ఫస్ట్ బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 రన్స్ చేసింది. ఆ తర్వాత ఆ టార్గెట్‌ను మరో 22 బంతులు మిగిలి ఉండగానే పంజాబ్ అందుకున్నది. కేవలం రెండు వికెట్లు మాత్రమే ఆ జట్టు కోల్పోయింది. పంజాబ్ జట్టులో ప్రభ్‌సిమ్రన్ సింగ్ 69, శ్రేయాస్ 52, వదేరా 43 రన్స్ చేశారు. ఐపీఎల్‌లోని ఆర్టికల్ 2.5 కింద లెవల్ 1 రూల్‌ను ఉల్లంఘించినట్లు లక్నో బౌలర్ దిగ్వేశ్ అంగీకరించాడు. మ్యాచ్ రిఫరీ విధించిన ఫీజును అతను ఆమోదించాడు. మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయమే ఫైనల్ అని ఐపీఎల్ మీడియా అడ్వైజరీ ఓ ప్రకటనలో తెలిపింది.ఇన్నింగ్స్ మూడవ ఓవర్‌లో షార్ట్ బంతిని పుల్ షాట్ ఆడబోయిన ఆర్యా క్యాచ్ అవుట్ అయ్యాడు. టాప్ హెడ్జ్ తీసుకున్న ఆ బంతిని .. మిడాన్ నుంచి వచ్చి శార్దూల్ అందుకున్నాడు. 9 బంతుల్లో 8 రన్స్ చేసి ఔటైన తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో.. ఆర్యా వద్దకు లెటర్ రాస్తున్నట్లు సంకేతం చేశాడు. గతంలో ఇద్దరూ ఢిల్లీ టీ20 లీగ్‌లో ఒకే జట్టు తరపున ఆడారు. అయితే దిగ్వేశ్ చేసిన సంకేతాన్ని.. వెస్టిండీస్ పేసర్ కిస్రిక్ విలియమ్స్ చేసిన నోట్‌బుక్ సంకేతంతో పోల్చారు. 2019 సిరీస్‌లో కోహ్లిని ఔట్ చేసిన సమయంలో కిస్రిక్ ఇలాగే సంకేతం ఇచ్చాడు.

## గిల్, పంత్ కాదు.. రోహిత్ తర్వాత టీమిండియా కెప్టెన్ అతనే!

టీమిండియా స్టార్ బ్యాటర్, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపుతున్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫామ్‌ను కొనసాగిస్తూ ఐపీఎల్ 2025 సీజన్‌లో తనదైన బ్యాటింగ్‌తో చెలరేగుతున్నాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 97 పరుగులతో అజేయంగా నిలిచిన శ్రేయస్ అయ్యర్.. లక్నో సూపర్ జెయింట్స్‌తో మంగళవారం జరిగిన రెండో మ్యాచ్‌లోనూ (52 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు.ఈ రెండు మ్యాచ్‌ల్లో పంజాబ్ కింగ్స్ భారీ విజయాలందుకొని పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ ఆకట్టుకుంటున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌లో కలిపి గత 10 ఇన్నింగ్స్‌ల్లో అయ్యర్.. వరుసగా 59, 44, 76, 15, 56, 79, 45, 47×, 52×లతో మొత్తం 556 పరుగులు చేశాడు. ఇందులో 6 హాఫ్ సెంచరీలు ఉండటం విశేషం. ఒకే ఒక్క మ్యాచ్‌లో మాత్రం 15 పరుగులతో విఫలమయ్యాడు.శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ప్రదర్శనపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. అయ్యర్ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని నెటిజన్లు కొనియాడుతున్నారు. అతను ఇదే జోరును కొనసాగిస్తే.. రోహిత్ శర్మ తర్వాత టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలు అందుకుంటాడని, మూడు ఫార్మాట్లలో టీమిండియాను ఏలుతాడని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ కంటే శ్రేయస్ అయ్యర్ ఎంతో ప్రతిభ కలిగిన ఆటగాడని కొనియాడుతున్నారు. సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డేల్ స్టెయిన్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.కెరీర్‌లో ఎదురైన ఒడిదొడుకుల నుంచి అతను పుంజుకున్న విధానం ప్రతీ ఆటగాడికి స్ఫూర్తిదాయకమని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. గాయాలతో సతమతమైన శ్రేయస్ అయ్యర్.. బీసీసీఐ ఆగ్రహానికి గురై భారత జట్టులో చోటుతో పాటు సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో కేకేఆర్‌ను విజేతగా నిలబెట్టినా అతనికి అంతగా పేరు రాలేదు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించిన శ్రేయస్ అయ్యర్.. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపికయ్యాడు.ఈ సిరీస్‌లోనూ అనూహ్యంగా.. చివరి నిమిషంలో తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లి మోకాలి నొప్పితో బాధపడటంతో అతని స్థానంలో తొలి వన్డే ఆడిన అయ్యర్.. హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించి తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఆ సిరీస్‌లో నిలకడగా రాణించి.. ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులోనూ కొనసాగాడు. అక్కడ కూడా అసాధారణ ప్రదర్శన చేసి భారత్ విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. టీమిండియా తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు.




## ముంబైని వదిలేసిన యశస్వి జైస్వాల్.. కొత్త జట్టుతో దేశవాళీ క్రికెట్



ముంబై: దేశవాళీ క్రికెట్‌లో కొత్త జట్టుతో యశస్వి జైస్వాల్ ఆడనున్నాడు. 2024-2025 సీజన్‌లో ముంబై జట్టు తరపున జైస్వాల్ ఆడిన విషయం తెలిసిందే. ఇటీవల ముగిసిన రంజీ ట్రోఫీ టోర్నీలో ముంబై తరపున జైస్వాల్ ప్రాతినిధ్యం వహించాడు. అయితే తన కెరీర్‌లో భారీ మార్పు చేసుకున్నాడతను. అండర్-19 క్రికెట్ ఆడుతున్న నాటి నుంచి ముంబై తరపున ఆడిన ఆ టీమిండియా ఓపెనర్ ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లో గోవా తరపున ఆడేందుకు డిసైడ్ అయ్యాడు. వచ్చే సీజన్ నుంచి అతను గోవా తరపున ఆడనున్నాడు. దీని కోసం అతను ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. స్టేట్ క్రికెట్‌ను మార్చుకోనున్నట్లు అతను తెలిపాడు. ఇటీవల ముంబై ప్లేయర్లు అర్జున్ టెండూల్కర్, సిద్దేశ్ లాడ్‌లు.. స్వరాష్ట్రాన్ని వీడి గోవా తరపున రంజీలో ఆడిన విషయం తెలిసిందే.ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని నుంచి తిరిగి వచ్చిన తర్వాత జైస్వాల్ దేశవాళీ క్రికెట్‌లో ముంబై తరపున రంజీలో ఆడాడు. టీమిండియా ప్లేయర్లు కచ్చితంగా దేశవాళీ టోర్నీల్లో ఆడాలని బీసీసీఐ నిబంధన పెట్టిన విషయం తెలిసిందే. దీంతో రంజీ ట్రోఫీలో జైస్వాల్‌తో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి కూడా ఆడారు.ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున జైస్వాల్ ఆడుతున్నాడు. కానీ ఇప్పటి వరకు అతను పెద్దగా స్కోర్ చేయలేదు. మూడు మ్యాచుల్లో అతను కేవలం 34 రన్స్ మాత్రమే చేశాడు. అత్యధిక స్కోరు 29 మాత్రమే. కొత్తగా వచ్చిన పవర్‌ప్లే రూల్స్‌తో జైస్వాల్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గత 18 ఇన్నింగ్స్‌లో అతను 8 సార్లు మొదటి మూడు ఓవర్లలోనే ఔటయ్యాడు. 2024 సీజన్‌లో జైస్వాల్ 31 సగటుతో 435 రన్స్ స్కోర్ చేశాడు. దాంట్లో ఓ సెంచరీ, ఫిఫ్టీ ఉన్నాయి. గత రెండు సీజన్ల నుంచి జైస్వాల్ అటాకింగ్ ఆట తీరు 70 శాతం తగ్గినట్లు అంచనా వేశారు.

## సీన్ రిపీట్.. లక్నో ఓనర్‌పై నెటిజన్లు ఫైర్




ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా సొంత మైదానంలో కింగ్స్ పంజాబ్ జట్టు చేతిలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు పరాజయం పాలైంది. అయితే ఈ మ్యాచ్ తర్వాత లక్నో ఓనర్ సంజీవ్‌కు,కెప్టెన్ రిషబ్ పంత్‌కి మధ్య సంభాషణ జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఈసారి ఐపీఎల్ వేలంలో పంత్‌ను రూ.27 కోట్లు పెట్టి లక్నో ఫ్రాంచైజీ దక్కించుకుంది. కానీ.. పంత్ ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయడం లేదు.దీంతో 2024లో జరిగిన సీనే మళ్లీ రిపీట్ అయిందని నెటిజన్లు కామెంట్ చేస్తారు. గత సీజన్‌లో లక్నో కెప్టెన్‌గా ఉన్న కెఎల్ రాహుల్‌పై కూడా ఇలానే విరుచుకుపడ్డారు. అయితే ఇప్పుడు పంత్ విషయంలో ఇలాగే గొడవ చేయడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'క్రికెట్ అలా ఆడాలో ఆటగాళ్లు, కోచ్ చూసుకుంటారు. యజమాని జోక్యం చేసుకోవడం సరికాదు', 'ఇలాంటి యజమానిని ఎక్కడ చూడలేదు' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## 'జస్ట్ మిస్ అంటూ..' బాబర్ ఆజాంపై మళ్లీ ట్రోలింగ్..

న్యూజిలాండ్ దేశంలో పర్యటిస్తున్న పాకిస్థాన్.. అక్కడ అత్యంత చెత్త ప్రదర్శన చేస్తోంది. ఇప్పటికే ఐదు టి-20ల సిరీస్‌లో కేవలం ఒక్క మ్యాచ్‌లోనే పాక్ జట్టు విజయం సాధించగా.. తాజాగా వన్డేల్లో కూడా పాకిస్థాన్ కివీస్ ఆట ముందు తేలిపోయింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ పాక్ ఓటమిపాలైంది. ఈ క్రమంలో జట్టుపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. పాకిస్థాన్ క్రికెట్ కెరీర్‌లోనే ఇంత చెత్త ప్రదర్శన లేదని అభిమానులు ట్రోల్ చేస్తున్నారు. అయితే టి-20 సిరీస్ చేజారడంపై కొందరు మాజీలు పాక్ యువ టీంని ట్రోల్ చేశారు. మరి ఇప్పుడు వన్డే సిరీస్ పోయినందుకు సీనియర్లను ఎందుకు అనడం లేదని అభిమానులు ప్రశ్నిస్తున్నారు.ముఖ్యంగా జట్టు సీనియర్ ఆటగాడు బాబర్ ఆజాం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొదటి వన్డేలో 78 పరుగులు చేసిన బాబర్, రెండో వన్డేలో మాత్రం కేవలం 1 పరుగు మాత్రమే చేశాడు. దీంతో 'సెంచరీ జస్ట్‌లో మిస్ అయింది.. ఇంకా కావాల్సింది.. 99 పరుగులు మాత్రమే' అంటూ బాబర్‌ని ట్రోల్ చేస్తున్నారు ఫ్యాన్స్. రెండో వన్డేలో అష్రఫ్ (73), నజీమ్ (51) అర్ధ శతకాలు చేశారు కాబట్టే పాకిస్థాన్ 200 పరుగులు అయినా చేసిందని.. లేకుంటే పరమ చెత్త స్కోర్‌కి ఆలౌట్ అయ్యేదని అభిమానులు మండిపడుతున్నారు. కనీసం మూడో వన్డేలో అయినా.. కాస్త మంచి ప్రదర్శన చేసి గౌరవం కాపాడుకోవాలని సలహాలు ఇస్తున్నారు.




# తాటి ముంజలు తింటే భలే ఆరోగ్య ప్రయోజనాలు.. అసలే వదిలిపెట్టరు!



సమ్మర్ సీజన్లో దొరికే తాటి ముంజల వలన బోలెడు ఉపయోగాలు ఉంటాయి. తాటి ముంజలు చూడటానికి జెల్లీలా, మృదువుగా ఉంటాయి. ఏప్రిల్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి వరకు తాటి ముంజలు మనకు పుష్కలంగా దొరుకుతాయి . ఎలాంటి కల్తీలేని పకృతి వరప్రసాదాయిని ఏదైనా ఉంది అంటే అది తాటి ముంజలే. తాటి ముంజలు తినడం వలన మీ కడుపు త్వరగా చల్లబడుతుందితాటి ముంజలలో మన శరీరానికి కావాల్సిన బోలెడు పోషకాలు ఉంటాయి. ఎండాకాలంలో చెమటతో త్వరగా డిహైడ్రేషన్ అయ్యేవారికి తాటి ముంజలు శరీరం హైడ్రేట్ అయ్యేలా చేస్తాయి. వర్క్ రీత్యా ఎక్కువగా బయట గడిపేవారు రోజుకు బాడీకి సరిపోయేంత మంచి నీరు తాగకపోవడం వలన కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయి. ఈ సమస్య ఉన్నవాళ్ళకు కూడా తాటి ముంజలు దివ్యౌషధం. తాటి ముంజలతో బరువుకు చెక్కడుపులో మంట, మూత్ర విసర్జన సమయంలో పొత్తికడుపులో భరించలేని నొప్పితో బాద పడేవారు క్రమం తప్పకుండా ఒక పదిహేను రోజులు పాటు లేత ముంజలను తినాలి. ఇక తాటి ముంజలలో శరీరానికి కావాల్సిన ఏ, బీ, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియంవంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజలు మన శరీర బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తాయి.తాటి ముంజలతో శరీరానికి శక్తితాటి ముంజలు కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగిస్తుంది. తాటి ముంజలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇచ్చి అలసటను తగ్గిస్తాయి. ఇక ఎండాకాలంలో చాలా వేడి చేసి ఇబ్బంది పడే వారు తాటి ముంజలను తింటే శరీరం చల్లబడుతుంది. శరీరానికి చలువ చేకూర్చే తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు.తాటికల్లు ఆరోగ్య అద్భుతాలు తక్కువేం కాదు.. కానీ ఇది గుర్తు పెట్టుకోండి!తాటి ముంజలు సమ్మర్ లో చాలా అవసరంతాటి ముంజలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయటానికి తాటి ముంజలు ఎంతో అవసరం.

# రోజంతా ఏసీలో ఉంటున్నారా? అయితే ఈ జబ్బులకు మీరే బాధ్యులు!

ఎండాకాలం వచ్చేసింది. బయట తీవ్రమైన ఎండలు దాటికి బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న వారు ఏసీ గదులకు పరిమితం అవుతున్నారు అయితే ఎక్కువగా ఏసిన వినియోగిస్తే అనారోగ్యాల బారిన పడటం ఖాయం అనే విషయాన్ని ఒకరు కచ్చితంగా తెలుసుకోవాలి. అసలు ఎక్కువగా ఏసీ ని ఉపయోగిస్తే వచ్చే దుష్ప్రభావాలు ఏమిటి? మన ఆరోగ్యం ఏవిధంగా పాడవుతుంది అనే విషయాలను ప్రస్తుతం తెలుసుకుందాం ఏసీలో ఉంటే ఈ అనారోగ్యాలు ప్రస్తుతం ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారం రోజులనుండి వాతావరణంలో చోటుచేసుకుంటున్న పెనుమార్పులు కారణంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటటంతో ఒకసారిగా వాతావరణం హీటెక్కిపోతుంది. ఈ వాతావరణానికి తట్టుకోలేక ఏసీ గదుల్లోనే ఎక్కువగా గడుపుతున్నారు అలా రోజంతా ఏసీ గదుల్లో ఉండటం వలన ఆరోగ్య సమస్యలు అధికవవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. శ్వాస సంబంధిత వ్యాధులున్న వారికి , అస్తమా ,ఊబకాయం ఉన్నవారికి ఆరోగ్యం మరింతగా క్షీణిస్తుంది. ఎక్కువసేపు ఏసీ గదుల్లో ఉంటే నరాల బలహీనత ప్రతి మనిషి శరీరంలో మినిమం 20 డిగ్రీల వేడి వుంటుంది. సహజంగా వాతావరణంలో 20 డిగ్రీల నుండి 25 డిగ్రీలు ఉష్ణోగ్రత ఉంటే మనం తట్టుకోగలము .. అంటే మన శరీరానికి 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు అవసరం అలా కాకుండా గదిలో ఎక్కువగా లేదా సాధారణంగా ఏసీ వేసుకొని నిద్రపోతే బాడీ ఎక్కువగా చల్లగా మారి కాళ్ళ,చేతులు తిమ్మిర్లుగా మారే ఛాన్స్ ఉంటుంది. ఏసీలో ఎక్కువ ఉంటే తలనొప్పి ఎక్కువగా ఏసీ గదుల్లో ఉండటం వలన శరీరంలోని కండరాల పనితీరు తగ్గుతుంది. నరాలలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కాబట్టి నరాలు బలహీనంగా మారుతాయి.. సాధారణంగా ఆరుబయట



చలి గాలిలో తిరిగే వారికి రానటువంటి జబ్బులు ఏసీ గాలితో వెంటనే వచ్చేస్తాయి. తల తిప్పడం మొదలుకొని ,వాంతులు చేసుకునే వరకు వారిపై ఏసీ ప్రభావం చూపుతుంది . చాలా మందిలో తలనొప్పి మొదలౌతుంది. ఏసీ ఎక్కువ వాడితే శరీరం డీ హైడ్రేషన్ కొంతమందిలో ఏసీ ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. చర్మం పొడి పొడటం, చర్మం దురదగా మారడం వంటివి చోటు చేసుకుంటాయి. ఎక్కువసేపు ఏసీలో ఉంటే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు ఏసీ గాలి వల్ల మెదడు కణాలు బలహీనపడి మెదడు సామర్థ్యం, పనితీరు దెబ్బతింటుంది. కీళ్ళ నొప్పులు, కళ్ళపైన ఏసీ ప్రభావం ఇక కీళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడేవారు ఏసీలో ఉండడం వల్ల బాడీ పెయిన్స్ తో పాటు కీళ్లనొప్పులు బాధిస్తాయి. ఏసీలో ఉంటే కీళ్ళ నొప్పుల సమస్య మరింత పెరుగుతుంది. ఏసీలో ఉండడం వల్ల కళ్ళు కూడా ప్రభావితమవుతాయి. కళ్ళు పొడిబారి ఇబ్బందికి గురవుతాయి. కనుక ఎండాకాలంలో ఏసీ వినియోగం ఎక్కువ మంచిది కాదు.

# పుట్టిన నెలను బట్టి మీకీ వ్యాధులు వచ్చే ఛాన్స్.. జాగ్రత్త!

పుట్టిన నెలలను బట్టి మనకు వచ్చే వ్యాధులు కూడా ఆధారపడి ఉంటాయి. ఏ నెలలో పుట్టిన వారు ఎటువంటి వ్యాధుల బారిన పడతారు అనేది ఒక అధ్యయనంలో వెల్లడయింది. జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉన్న మొత్తం 12 నెలల్లో ఒక్కొక్క నెలకు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. ఇక ఈ నెలలలో పుట్టిన వారికి ఎటువంటి సమస్యలు వస్తాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో పుడితే వచ్చే వ్యాధులివే జనవరి మాసంలో పుట్టిన వారికి వెన్నునొప్పి, మైగ్రేన్, మలబద్ధకం, అల్సర్స్, గుండెపోటు, స్త్రీలకు మెనోపాజ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఫిబ్రవరి మాసంలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆర్థరైటిస్, రక్తంలో గడ్డలు ఏర్పడడం, థైరాయిడ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది, మార్చి నెలలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆస్తమా, రుమటాయిడ్ ఆర్థరైటిస్, కంటి శుక్లాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏప్రిల్, మే, జూన్ లలో పుడితే వచ్చే రోగాలివే ఏప్రిల్ మాసంలో పుట్టిన వారికి థైరాయిడ్, ఆస్టియోపోరోసిస్, ట్యూమర్లు, బ్రాంకైటిస్, ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది .మే నెలలో పుట్టిన వారికి ఆస్తమా, డయాబెటిస్, అలర్జీలు, మలబద్దకం, డిప్రెషన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జూన్ నెలలో పుట్టిన వారికి కంటి శుక్లాలు, గుండె జబ్బులు, బ్రాంకైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ లో పుట్టినవారికి ఈ వ్యాధులకు అవకాశం జులై నెలలో పుట్టిన వారికి మెడనొప్పి, ఆర్థరైటిస్, ఆస్తమా, ట్యూమర్లు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఆగస్ట్ నెలలో పుట్టిన వారికి ఆస్తమా, థైరాయిడ్, పెద్ద ట్యూమర్ల వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ నెలలో పుట్టిన వారికి మానసిక సమస్యలు, గుండె సమస్యలు, రక్తహీనత వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?




ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. జీర్ణ సంబంధిత సమస్యలు కొంతమందికి ఖర్జూరం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తవచ్చు. ఖర్జూరంలోని అధిక ఫైబర్ కంటెంట్ మరియు కొన్ని సహజ చక్కెరలు కొందరికి సరిపడకపోవచ్చు. ముఖ్యంగా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఎఇా) వంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ ఖర్జూరం తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపిస్తే, దానిని పూర్తిగా మానేయడం మంచిది. ఇలా ట్రై చేయండి!! సార్బిటాల్ అలర్జీ: ఖర్జూరంలో సార్బిటాల్ అనే ఒక రకమైన చక్కెర ఆల్కహాల్ ఉంటుంది. కొంతమందికి ఈ సార్బిటాల్ పడకపోవచ్చు లేదా దాని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు ఖర్జూరం తింటే కడుపు నొప్పి, విరేచనాలు లేదా ఇతర అలర్జిక్ రియాక్షన్స్ ఎదుర్కొనే అవకాశం ఉంది. సార్బిటాల్ అలర్జీ ఉన్నట్టు తెలిసినవారు ఖర్జూరానికి దూరంగా ఉండాలి. ఖర్జూరం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు అయినప్పటికీ, ఈ ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దానిని తినే ముందు ఒకసారి ఆలోచించడం లేదా వైద్యుడి సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. మీ శరీరం యొక్క అవసరాలను మీ ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని సరైన ఆహారం తీసుకోవడం ద్వారా మీరు ఆరోగ్యంగా ఉండగలరు. ఏదైనా ఆహారాన్ని తీసుకునే ముందు మీ ఆరోగ్య నిపుణుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది.

# రక్తపోటు, గుండె జబ్బులను తగ్గిండమే కాదు.. కొలెస్ట్రాల్‌ను కరిగించే బేబీ గ్రీన్స్ ! ఇలా ట్రై చేయండి!!

ఆరోగ్యకరమైన జీవితం కోసం చూస్తున్నారా? మీ ఆహారంలో పోషకాలను పెంచడానికి ఒక సులభమైన రుచికరమైన మార్గం కోసం చూస్తున్నారా? మైక్రోగ్రీన్స్ కంటే ఎక్కువ చూడకండి! ఈ చిన్న మొక్కలు పోషకాలతో నిండి ఉన్నాయి . మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మైక్రోగ్రీన్స్ అంటే ఏమిటి? మైక్రోగ్రీన్స్ అంటే కూరగాయలు , మూలికల యొక్క చిన్న, లేత మొక్కలు, ఇవి విత్తనాలు మొలకెత్తిన తర్వాత 7-14 రోజులలోపు కోస్తారు. అవి మొలకలు , బేబీ గ్రీన్స్ మధ్య వస్తాయి. వాటి పూర్తి పరిపక్వ ప్రతిరూపాల కంటే చాలా ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. మైక్రోగ్రీన్స్ వివిధ రకాల రంగులు, రుచులు , అల్లికలలో వస్తాయి, మీ భోజనానికి , స్నాక్స్‌కు ఒక ఉత్తేజకరమైన , పోషకమైన అదనంగా వాటిని తయారు చేస్తాయి. మైక్రోగ్రీన్స్ యొక్క పోషక ప్రొఫైల్: ఈ చిన్న మొక్కలు పోషక శక్తి కేంద్రాలుగా పరిగణించబడటానికి ఒక కారణం ఉంది. మైక్రోగ్రీన్స్ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు , ఇతర ప్రయోజనకరమైన మొక్కల సమ్మేళనాల యొక్క అద్భుతమైన మూలం. వాస్తవానికి, కొన్ని అధ్యయనాలు మైక్రోగ్రీన్స్ వాటి పరిపక్వ ప్రతిరూపాల కంటే 40 రెట్లు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయని సూచిస్తున్నాయి! మైక్రోగ్రీన్స్‌లో సాధారణంగా కనిపించే కొన్ని ముఖ్యమైన పోషకాలు దాగి ఉంటాయి. దీనిలో విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి , యాంటీఆక్సిడెంట్‌గా పనిచేయడానికి సహాయపడతాయి. ఈ బేబే గ్రీన్స్‌లో విటమిన్ కె రక్తం గడ్డకట్టడానికి, ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిల్లో దాగిన విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. ఖనీలివతీవట ఃఎ అంతే కాకాకుండా వీటిల్లో బీటా-కెరోటిన్ ఉంటుంది. ఇది విటమిన్ ఎ గా మార్చబడుతుంది, ఇది కంటి చూపు, రోగనిరోధక వ్యవస్థ , కణాల పెరుగుదలకు అవసరం. ఈ మైక్రోగ్రీన్స్ లో ఫోలేట్ కణాల పెరుగుదల , అభివృద్ధికి అవసరం, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ముఖ్యమైనది. దీనిలోని పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, జింక్ మరియు రాగి వంటివి, శరీరంలోని అనేక విధులకు అవసరం. ఆరోగ్య ప్రయోజనాలు: మైక్రోగ్రీన్స్ యొక్క సమృద్ధిగా ఉన్న పోషక ప్రొఫైల్ వాటికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, మైక్రోగ్రీన్స్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్ రక్తపోటును తగ్గించడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడానికి , గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్‌లో ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి: బీటా-కెరోటిన్, లుటీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు మైక్రోగ్రీన్స్‌లో పుష్కలంగా ఉన్నాయి, ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత , కంటిశుక్లం వంటి కంటి వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడతాయి. బరువు నిర్వహణకు సహాయపడతాయి: మైక్రోగ్రీన్స్ తక్కువ కేలరీలు , అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, కాబట్టి అవి బరువు నిర్వహణకు సహాయపడతాయి. అవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి , అతిగా తినకుండా నిరోధిస్తాయి. యాంటీఆక్సిడెంట్ రక్షణను అందిస్తాయి: మైక్రోగ్రీన్స్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి, ఇవి కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడానికి



సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ , గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి: కొన్ని మైక్రోగ్రీన్స్ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇది శరీరంలో మంటను తగ్గించడానికి, కీళ్లనొప్పులు మరియు తాపజనక ప్రేగు వ్యాధి వంటి పరిస్థితుల నుండి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది. మైక్రోగ్రీన్స్‌ను ఎలా ఉపయోగించాలి? మీ ఆహారంలో మైక్రోగ్రీన్స్‌ను చేర్చడం చాలా సులభం! వాటిని వివిధ రకాలుగా ఆనందించవచ్చు. మీ సలాడ్‌లకు పోషణ, రుచి యొక్క పేలుడు కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. శాండ్‌విచ్‌లు, ర్యాప్‌లకు క్రంచ్ , పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. సూప్‌లు , స్మూతీలకు పోషకాలను పెంచడానికి మైక్రోగ్రీన్స్‌ను కలపండి. మీ వంటకాలకు రంగు, పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను గార్నిష్‌గా ఉపయోగించండి. మైక్రోగ్రీన్స్‌ను నేరుగా ఒక ఆరోగ్యకరమైన , సంతృప్తికరమైన స్నాక్‌గా ఆస్వాదించండి. మీ స్వంత మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోండి: మైక్రోగ్రీన్స్‌ను పెంచడం చాలా సులభం , సరదాగా ఉంటుంది. ఇది మీ స్వంత తాజా, పోషకమైన ఆహారాన్ని కలిగి ఉండటానికి ఒక గొప్ప మార్గం. మీరు విత్తనాలు, మొలకెత్తే ట్రే, కొన్ని ప్రాథమిక సరఫరాలతో ఇంట్లోనే మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోవచ్చు. మైక్రోగ్రీన్స్ చిన్నవి కావచ్చు, కానీ అవి పోషకాలు , ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉన్నాయి. మీ ఆహారంలో వీటిని చేర్చడం అనేది మీ ఆరోగ్యాన్ని పెంచడానికి , అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఒక సులభమైన , రుచికరమైన మార్గం. కాబట్టి, ముందుకు సాగండి , మైక్రోగ్రీన్స్‌ను ప్రయత్నించండి.




# ఆస్కార్ బరికి పంపిన మూవీపై పెద్ద కాపీ క్యాట్ వివాదం



బాలీవుడ్ ప్రముఖ హీరో అమీర్ ఖాన్ మాజీ భార్య, దర్శకురాలు కిరణ్ రావు తెరకెక్కించిన 'లాపాటా లేడీస్' ఆస్కార్ రేసులోను పోటీకి దిగిన సంగతి తెలిసిందే. ఇది ఒక సెటైరికల్ కామెడీ మూవీ. ఈ చిత్రం 2019లో వచ్చిన 'బుర్కా సిటీ' అనే అరబిక్ లఘు చిత్రానికి కాపీ అంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల 'బుర్కా సిటీ' నుండి వచ్చిన ఒక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరలైంది. ఇది చూశాక.. కిరణ్ రావు బాలీవుడ్ సినిమా ఒరిజినలేనా? కాదా అనే సందిగ్ధత మొదలైంది. వైరల్ 'అరబిక్' సినిమా కథాంశం ప్రకారం.. ఒక నూతన వరుడు తన భార్య కోసం వెతుకులాడుతూ ఉంటాడు. ఆమె స్థానంలో బుర్కా ధరించిన మరొక మహిళ పొరపాటున వచ్చి చేరుతుంది. ఆ తర్వాత ఏం జరిగిందనేదే సినిమా. ఇదే లైన్ తో 'లాపాటా లేడీస్' కూడా తెరకెక్కింది. దీంతో నెటిజనులు ఖంగు తిన్నారు. అంత పెద్ద స్టార్ హీరో వైఫ్.. ప్రముఖ దర్శకురాలు ఇలా కాపీ క్యాట్ సినిమా చేయడమే గాక, ఆస్కార్ అవార్డ్స్ రేసుకి పంపుతారా? అంటూ నెటిజనులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కిరణ్ రావు అరబిక్ సినిమా థీమ్‌ను కాపీ చేశారా! అంటూ ఆశ్చర్యపోయారు. బాలీవుడ్ లో అన్నీ కాపీ క్యాట్ సినిమాలే. ఏదీ ఒరిజినల్ కళాఖండంలా అనిపించదు. అవన్నీ వేరే చోట నుండి కాపీ పేస్ట్ చేసినవే. సిగ్గులేకుండా ఒరిజినల్ రచనగా పబ్లిసిటీ చేసుకుంటారు!" అని ఒక నెటిజన్ ఘాటుగా స్పందించాడు. భారతదేశంలో దోపిడీ కథలే కానీ, కొత్త కథలేవీ ఉండవు.. అని మరొకరు విమర్శించారు. లాపాటా లేడీస్ ఒరిజినల్ సినిమా అని నేను భావించాను.. కాదు అని తేలింది! అని మరో వ్యక్తి అన్నారు. లాపాటా లేడీస్ 2024 మార్చి 1న థియేటర్లలో విడుదలైంది. కిరణ్ రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో స్పర్ష్ శ్రీవాస్తవ, ప్రతిభా రంతా, నితాన్షి గోయెల్, రవి కిషన్ ప్రధాన పాత్రల్లో నటించారు. విలేజ్ నేపథ్యంలో ఆద్యంతం కామెడీ సెటైరికల్ కంటెంట్ తో ఇది రూపొందింది. రైలు ప్రయాణంలో ఇద్దరు పెళ్లి కొడుకులు తమ పెళ్లికూతుళ్లు మారిపోయాక ఎలా షాక్ కి గురయ్యారు? ఆ తర్వాత కథేమిటి? అన్నది తెరపై ఆవిష్కరించారు. మారిపోయిన వధువుల కోసం భర్తల వెతుకులాట, ఆరాటం నేపథ్యంలో సినిమా ఆద్యంతం రక్తి కట్టిస్తుంది. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ -కిండ్లింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లలో నిర్మించిన ఈ చిత్రంలో ప్రధానమైన పాయింట్ ఆకర్షిస్తుంది. ధోబీ ఘాట్ తర్వాత కిరణ్ రావు దర్శకురాలిగా రీఎంట్రీ ఇచ్చిన చిత్రమిది. థియేటర్లలో విడుదలకు ముందు ఈ చిత్రం 2023లో ప్రతిష్టాత్మక టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (ఐఎఈఈ)లో ప్రదర్శితమైంది. ఉత్సవంలో హాజరైన ప్రేక్షకుల నుండి దీనికి స్టాండింగ్ ఒవేషన్ లభించింది. 2025 ఆస్కార్లలో అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారతదేశం తరపున అధికారికంగా 'లాపాటా లేడీస్' పోటీబరిలో నిలిచింది.



## దేవర2పై ఇంట్రెస్ట్‌ను పెంచిన ఎన్టీఆర్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా దేవర1. గతేడాది సెప్టెంబరులో రిలీజైన ఈ సినిమా మంచి హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కూడా దేవర మంచి కలెక్షన్లను రాబట్టింది. ఇదిలా ఉంటే రీసెంట్ గా ఈ సినిమా జపాన్ లో రిలీజైన విషయం తెలిసిందే. దేవర జపాన్ లో రిలీజవుతున్న సందర్భంగా హీరో ఎన్టీఆర్, కొరటాల శివ జపాన్ వెళ్లి దేవర ప్రమోషన్స్ లో పాల్గొన్నారు. సినిమా ప్రీమియర్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ అక్కడి మీడియాతో మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ కు దేవర2కు సంబంధించిన ప్రశ్న ఎదురైంది. దేవర చాలా పెద్ద కథ అని, దేవర1 అందులో సగం మాత్రమేనని, నెక్ట్స్ పార్ట్ చాలా అద్భుతంగా ఉండబోతుందని ఎన్టీఆర్ చెప్పాడు. దేవర1లో అందరూ దేవర గురించి చాలా తెలుసుకున్నారు. కానీ ఈసారి వర తో పాటూ దేవరకు అసలు ఏం జరిగిందో తెలుసుకుంటారని చెప్పాడు ఎన్టీఆర్. ఆల్రెడీ దేవర2 కు సంబంధించిన స్క్రిప్ట్ ఆల్మోస్ట్ కంప్లీట్ అయిందని, 2026 ఫస్టాఫ్ లో దేవర2 సెట్స్ పైకి వెళ్లనుందని ఎన్టీఆర్ తెలిపాడు. అంటే ఈ లోపు ఎన్టీఆర్ తను ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేయాల్సి ఉందన్నమాట. యువ సుధ ఆర్ట్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించనున్న ఈ సినిమా చాలా గొప్ప మూవీ అవుతుందనే నమ్మకముందని ఎన్టీఆర్ చెప్తున్నాడు. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించనున్న ఈ మూవీలో సైఫ్ అలీఖాన్ తో పాటూ బాబీ డియోల్ కూడా విలన్ పాత్ర చేయనున్నాడని అంటున్నారు. దేవర2కు కూడా అనిరుధ్ సంగీతం అందిస్తాడు. హృతిక్ రోషన్ తో కలిసి వార్2 చేసిన ఎన్టీఆర్, ఇప్పుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్టైనర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రశాంత్ నీల్ సినిమా ఆల్రెడీ సెట్స్ పైకి వెళ్లి షూటింగ్ జరుపుకుంటుంది. వచ్చే ఏడాది సంక్రాంతికి నీల్- ఎన్టీఆర్ సినిమా రిలీజ్ కానుండగా, ఈ ఇయర్ నవంబర్ ఎండింగ్ కు షూటింగ్ పూర్తి చేసి సినిమా రిలీజయ్యాక దేవర2 ను సెట్స్ పైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేసుకున్నాడు ఎన్టీఆర్.


## విశ్వంభరలో మెగాస్టార్ గాయకుడిగా!



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వశిష్ట దర్శకత్వంలో సోషియా ఫాంటసీ థ్రిల్లర్ 'విశ్వంభర' తెర కెక్కుతోన్న సంగతి తెలిసిందే. రెండు పాటల చిత్రీకరణ మినహా షూటింగ్ అంతా పూర్తయింది. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శర వేగంగా జరుగుతున్నాయి. సోషియా ఫాంటసీ చిత్రం కావడంతో సీజీ వర్క్ కూడా ఎక్కువగానే ఉంది. దీంతో హాంకాంగ్ సహా హైదరాబాద్ లోనూ ఆ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా కోసం చిరంజీవి గాయకుడిగా మారబో తున్నారుట. ఆయన ఓ పాట పాడుతున్నారుట. సంగీత దర్శకుడు కీరవాణి ఆ పాటకు చిరంజీవి వాయిస్ అయితే బాగుంటుందని భావించి పాడలని కోరారుట. చిరంజీవి తొలుత తన వల్ల కాదు అన్ని కీరవాణి పట్టుబట్టడంతో అంగీకరిచినట్లు సన్నిహితుల సమాచారం. – ఆస్కార్ బరికి పంపిన మూవీపై పెద్ద కాపీ క్యాట్ వివాదం మరి చిరంజీవి పాడబోయే ఆ పాట సంగతేంటో అధికారికంగ ప్రకటిస్తే గానీ క్లారిటీ రాదు. చిరంజీవి కి పాటలు పాడటం కొత్తేం కాదు. ఇప్పటికే కొన్ని సినిమాల్లో అవసరం గాయకుడిగా గొంతు సవరించారు అయితే అది జరిగి చాలా కాలమవుతోంది. 'చూడాలని వుంది', 'మృగరాజు','మాస్టర్' లాంటి చిత్రాల్లో పాటలు పాడారు. ఆ తర్వాత మళ్లీ అలాంటి ఛాన్స్ తీసుకోలేదు. మద్యలో రాజకీయాల్లోకి వెళ్లడంతో సినిమాలకు గ్యాప్ ఏర్పడింది. కంబ్యాక్ తర్వాత మరే సినిమాలోనూ పాడే అవకాశం రాలేదు. మళ్లీ ఇంత కాలనికి కీరవాణి చొరవ తీసు కోవడంతో గాయకుడిగా మారుతున్నారు. మెగాస్టార్ కూడా మునుపటి కంటే మరింత యాక్టివ్ గా ఉంటున్నారిప్పుడు. ఏ కార్యక్రమాలంలోనైనా చలాకీగా పాల్గొంటున్నారు. అవసరం మేర రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నారు.

## గ్లింప్స్ సీజీకే కోటి మరి సినిమాకు ఎంత ఖర్చు చేస్తారో?

ఈ మధ్య సినిమా కాన్సెప్ట్‌ని బట్టి గ్లింప్స్‌లు చేయడం అలవాటుగా మారింది. దీని కోసం కొంత మంది డైరెక్టర్లు నామినల్‌గా ఖర్చు చేస్తుంటే మరి కొంత మంది డైరెక్టర్లు మాత్రం భారీగా ఖర్చు చేస్తున్నారు. దాంతో షూటింగ్‌కు ముందే ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేస్తున్నారు. ఈ విషయంలో యంగ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ముందు వరుసలో నిలుస్తున్నాడు. 'దసరా' సినిమాతో దర్శకుడిగా గుర్తింపుని సొంతం చేసుకున్న శ్రీకాంత్ మరో సారి నానితో భారీ సినిమాకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. 'దసరా' షూటింగ్‌కు ముందు గ్లింప్స్‌ని రిలీజ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించిన శ్రీకాంత్ ఓదెల ప్రస్తుతం నేచురల్ స్టార్ నానితో చేస్తున్న 'ది ప్యారడైజ్' మూవీకి కూడా అదే ఫార్ములాని ఫాలో అవుతున్నాడు. 'దసరా' పాన్ ఇండియా హిట్‌తో నానిని వంద కోట్ల క్లబ్‌లో చేర్చిన శ్రీకాంత్ 'ది ప్యారడైజ్'ని ఓ రేంజ్‌లో తెరపైకి తీసుకురాబోతున్నాడు. ఇటీవలే ఈ మూవీకి సంబంధించిన గ్లింప్స్‌ని విడుదల చేయడం తెలిసిందే. 'రా ట్రూత్ రా ల్యాంగ్వేజ్' పేరుతో విడుదల చేసిన గ్లింప్స్,అందులో వాడిన రా కంటెంట్ ఇండస్ట్రీ వర్గాల్లోనే కాకుండా ఆడియన్స్‌లోనూ చర్చకు దారితీసింది. లేడీ వాయిస్‌తో నాని క్యారెక్టర్‌ని తెలియజేస్తూ రూపొందించిన గ్లింప్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. ఓ వర్గం కోసం నాయకుడిగా నిలబడిన ఓ యువకుడి కథగా ఈ సినిమాని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నట్టుగా గ్లింప్స్‌ని బట్టి స్పష్టమైంది. అయితే ఈ గ్లింప్స్ సీజీ కోసం మేకర్స్ ఏకంగా కోటి ఖర్చు చేశారట.ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ మూవీ గ్లింప్స్‌ని మొత్తం సీజీలోనే రూపొందించారు. దీంతో దీని కోసం కోటి పైనే ఖర్చు చేయాల్సి వచ్చిందట. మరి గ్లింప్స్‌కే కోటి ఖర్చు చేస్తే సినిమాకు ఎంత బడ్జెట్ కేటాయించబోతున్నారో అనే చర్చ మొదలైంది. 'దసరా'తో భారీ విజయాన్ని అందించిన శ్రీకాంత్‌పై ఉన్న నమ్మకంతో నిర్మాత చెరుకూరి సుధాకర్ భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తెరపైకి తీసుకొస్తున్నారని తెలిసింది. మ్యాక్సిమమ్ మ్యాడ్‌నెస్ ఉండే ఈ మూవీ నాని నమ్మకాన్ని ఏ మేరకు నిలబెడుతుందో వేచి చూడాల్సిందే.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**